


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 | సంచిక : 56 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 24-02-2026 | పేజీలు :12 | వెల :03/-


**జింబాబ్వేపై వెస్టిండీస్ ఘన విజయం**



## హైదరాబాద్ మెట్రోపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 23

- కేంద్ర అనుమతుల కోసం కీలక అడుగు..



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఇవాళ(సోమవారం) క్యాబినెట్ సమావేశం జరుగుతోంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చర్చిస్తున్నారు. హైదరాబాద్ మెట్రోపై తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోని నిర్వహిస్తున్న ఎల్‌అండ్‌టీ నుంచి పూర్తిగా ప్రభుత్వాధీనంలోకి తీసుకునేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ప్రకారం మార్చి 31వ తేదీలోపు మెట్రోను పూర్తిగా స్వాధీనం చేసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఈ టేకోవర్ మొత్తం విలువ సుమారు రూ.15,000 కోట్లుగా అంచనా వేసింది. ఇందులో మెట్రోపై ఉన్న అప్పులు రూ.13,000 కోట్లు కాగా, ఎల్ అండ్‌టీ సంస్థ ఈక్విటీ వాటా రూ.2,000 కోట్లుగా ఉంది. మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలంటే మొదటి దశ పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని కేంద్ర ప్రభుత్వం షరతు విధించింది. ఈ నేపథ్యంలోనే మెట్రోను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకునే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయంతో హైదరాబాద్ మెట్రో విస్తరణకు మార్గం సుగమం కానుంది. నగరంలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది.

## జిఒ 3పై త్వరలో నిర్ణయం

- స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే బిసి రిజర్వేషన్లు
- 34 శాతానికి పెంచేందుకు ఏకసభ్య కమిటీ
- త్వరలో ఫ్యామిలీ బెనిఫిట్ కార్డులు
- సంక్షేమ పద్దుపై చర్చలో సిఎం చంద్రబాబు



అమరావతి బ్యూరో/ప్రత్యేక ప్రతినిధి : ఐదో షెడ్యూల్డు ప్రాంతం (ఏజెన్సీ)లో ఉద్యోగాలను గిరిజనులకు 100 శాతం రిజర్వేషన్ కల్పించే జిఒ నెంబరు 3ను సుప్రీంకోర్టు కొట్టేసిన నేపథ్యంలో త్వరలోనే దీనిపై ఒక నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. పేదలను ఆదుకోవడమే లక్ష్యంగా కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని త్వరలోనే ఫ్యామిలీ బెనిఫిట్ కార్డులు తీసుకొస్తామన్నారు. సంక్షేమ రంగాలకు బడ్జెట్ కేటాయింపులపై చర్చ సందర్భంగా సోమవారం నాడు అసెంబ్లీలో సిఎం చంద్రబాబు మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే రిజర్వేషన్లు పెంచి అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. బిసిలలో కొందరు ఎస్‌సి, ఎస్‌టిల్లో చేర్చాలని కోరుతున్నారని, వీటిపై ఇప్పటికే ఆమోదించిన బిల్లులను కేంద్రానికి పంపామని పేర్కొన్నారు.

## ఉగ్రవాదంలా ట్రంప్ టారిఫ్

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు



తిరుపతి బ్యూరో : ప్రపంచాన్ని భయపెట్టేందుకు ఉగ్రవాదిలా డోనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లను విధిస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. ట్రంప్ విధిస్తున్న సుంకాలు, విధానాలపైనా అమెరికా సుప్రీంకోర్టు తప్పుబట్టినా బేఖాతర్ చేస్తున్నారన్నారు. 'వర్తమాన రాజకీయ పరిస్థితులు' అనే అంశంపై తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో సోమవారం సదస్సు నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. భారతదేశ ఉత్పత్తుల్లో వ్యవసాయం, పాడిపరిశ్రమ ప్రధానంగా ఉన్నాయని, ఎగుమతి చేయాలంటే 18 శాతంపైగా సుంకాలను ట్రంప్ విధించినా, లోలోపల ఒప్పందాలు కుదర్చుకున్నారని, త్వరలోనే అధికారికంగా ఈ ఒప్పందాలు వెలుగులోకి వస్తాయన్నారు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను భారతదేశంలోకి దిగుమతి చేసుకుంటే జీరో సుంకానికి మోడీ ట్రంపునకు ఎంతలా లొంగిపోయారో అర్థమవుతోందన్నారు. అమెరికా కార్పొరేట్లు పది లక్షల కోట్లకు పైగా దేశంలో వ్యవసాయ రంగంపై జరిగితే రైతు నడ్డి విరిగినట్లేనన్నారు.

## భూమి భారమేనా ?



భారీ ఆదాయంపై సర్కారు కన్ను ఒకేసారి రూ.ఏడు వేల కోట్లకు పైగా అంచనా పెంపు త్వరలోనే మార్కెట్ విలువ పై కీలక నిర్ణయం ప్రభుత్వం అదనపు ఆదాయానికి గానూ భూముల రిజిస్ట్రేషన్లను అంటే తాజా బడ్జెట్లో కొన్ని గణాంకాలు అవుననే చెబుతున్నాయి. ఏకంగా రూ. ఏడు వేల కోట్ల వరకు అదనపు ఆదాయాన్ని గడించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇదే జరిగితే కొద్ది కాలంలోనే భూముల ధరలు గణనీయంగా పెరుగుతాయని విశ్లేషకులు అంటున్నారు. వాస్తవానికి గతేడాది ఫిబ్రవరిలో భూముల విలువను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా, ఈ ఏడాది మళ్లీ సవరించాలని గత జనవరిలో ప్రతి పాదనలు సిద్ధం చేసింది. ఈ ధరల పెంపుపై ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ బడ్జెట్ను గమనిస్తే మాత్రం ఈ పెంపు భారీగానే ఉంటుందని అధికారులు చెబుతున్నారు. గతేడాది బడ్జెట్లో రూ.13, 150 కోట్లు ఆదాయంగా సమకూరుతుందని అంచనా వేయగా, చివరకు మార్చి నెలాఖరుకు రూ.11,024 కోట్లు ఖజానాకు వస్తుందని తేల్చారు. ఈసారి బడ్జెట్లో ఏకంగా రూ.18,701 కోట్లు ఆదాయం సంపాదించాలని ప్రతిపాదించారు. గతేడాది కంటే ఇది రూ.7,700 కోట్ల వరకు అధికం.

## పవన్ కల్యాణ్ చొరవ -ఏలూరులో దశాబ్దాల సమస్యకు పరిష్కారం

ఏలూరు జిల్లా, ఫిబ్రవరి 23



ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రవాణా సమస్యకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరిష్కారం చూపారు. కేవలం మూడు నెలల్లోనే ఈ డొంక రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. పవన్ కల్యాణ్ చొరవతో 3 కిలోమీటర్ల డొంక రోడ్డు పనులు పూర్తి అయ్యాయి. రూ.లక్షల వ్యయంతో 12,500 మంది ప్రజలకు రవాణా సౌకర్యం కలగడంతో పాటూ రైతులకు ప్రయోజనకరంగా మారింది.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో ఎర్రంపేట రాజవరం మధ్య నిర్మించిన 3 కిలోమీటర్ల డొంక రోడ్డు పనులు పూర్తి అయ్యాయి. ఈ కొత్త రోడ్డు నిర్మాణంతో స్థానికులకు ఎంతో ఉపయోగపడనుంది. అలాగే రైతులు తమ పంట పొలాలకు వెళ్లడానికి, వ్యవసాయ పరికరాలను తీసుకెళ్లడానికి ఇది ఎంతో సులభతరంగా ఉండనుంది. పండిన పంటను పొలం నుంచి ఇంటికి లేదా మార్కెట్‌కు తక్కువ ఖర్చుతో, వేగంగా తరలించే అవకాశం కలిగింది.

## సభలో నుండి వెళ్లిపోమంటారా

- చీఫ్‌విప్‌పై విష్ణుకుమార్‌రాజు ఆగ్రహం



అమరావతి బ్యూరో : సంక్షేమంపై చర్చ సందర్భంగా చీఫ్ విప్‌పై బిజెపి పక్షనేత విష్ణుకుమార్‌రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమం సోమవారం జరుగుతున్న చర్చలో విష్ణుకుమార్ రాజు మాట్లాడుతుండగా, చీఫ్ విఫ్ పి.వి.ఆంజనేయులు ఆయన వద్దకు వెళ్లి సిఎం మాట్లాడుతారని ముగించాలని కోరారు. దీనిపై స్పందించిన ఆయన 'ఆపేసి సభలో నుండి వెళ్లిపొమ్మంటారా' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకుముందు బడ్జెట్ డిమాండ్లపై మంత్రులు డోల బాలవీరాంజేయస్వామి, ఎన్‌ఎండి ఫరూక్, గుమ్మడి సంధ్యారాణి, నాదెండ్ల మనోహర్ మాట్లాడారు. మహిళా శిశు సంక్షేమంపై 30 రోజులు అంగన్‌వాడీలకు సెలవులు ఇవ్వాలని, గ్రాట్యూటీ ఇవ్వాలని, గౌరవవేతనం పెంచాలని కోరారు.

## క్యూబాకు ఇంధన నౌకను పంపిన రష్యా



హవానా : అమెరికా విధించిన క్రూరమైన ఆంక్షల కారణంగా ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న క్యూబాకు రష్యా ఒక చమురు ట్యాంకర్‌ను పంపింది. సముద్ర నిఘా సంస్థ కెప్లర్ ప్రకారం, 'సీ హార్స్' నౌక 200,000 బ్యారెళ్ల ఇంధనంతో బయలుదేరింది. ఈ నౌక మార్చి ప్రారంభంలో క్యూబాకు చేరుకుంటుంది. క్యూబా ప్రజలకు సంఘీభావం తెలిపిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా ఆంక్షలను అంగీకరించడానికి రష్యా సిద్ధంగా లేదని ప్రకటించారు. క్యూబా వైపు వెళ్తున్న తొమ్మిది ఇంధన నౌకలను అమెరికా స్వాధీనం చేసుకుంది. అయితే, రష్యా చమురు ట్యాంకర్‌ను అమెరికా స్వాధీనం చేసుకుంటుందా అని ప్రపంచం నిశితంగా పరిశీలిస్తోంది.

## లడ్డూ వివాదంలో ఏకసభ్య కమిటీపై పిటిషన్ కొట్టివేత



తిరుమల లడ్డూ వివాదంలో పరిపాలనా లోపాలను సమీక్షించడానికి ఏకసభ్య కమిటీని నియమించాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బిజెపి మాజీ ఎంపి సుబ్రమణ్య స్వామి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. శ్రీవారి లడ్డూ వ్యవహారంపై సిబిఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఇచ్చిన నివేదికపై రిటైర్డు ఐఎఎస్ అధికారి దినేశ్ కుమార్ ఆధ్వర్యాన ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో సుబ్రమణ్య స్వామి పిటిషన్ దాఖలు చేశారు.

# అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

పల్లె వెలుగు బిప్యాపిలి

కొక్కంటి రామకృష్ణ (ఫైల్ ఫోటో )



అప్పుల బాధ తాళలేక ఓ కౌలు రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బూరుగల గ్రామంలో చోటుచేసుకుంది. బూరుగల గ్రామానికి చెందిన కొక్కంటి రామకృష్ణ (55) అనే రైతు గత కొంతకాలంగా 10 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నారు. అయితే, వ్యవసాయంలో ఆశించిన దిగుబడి రాకపోవడం, పెట్టుబడుల కోసం సుమారు 10 లక్షల రూపాయల వరకు అప్పులు కావడంతో ఆయన తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఈ క్రమంలో, జీవితంపై విరక్తి చెంది తన పొలంలోనే పురుగుల మందు తాగారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం యాడికి ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక రామకృష్ణ మృతి చెందారు. మృతుడికి భార్య కదిరమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడి వీడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి వెటర్నరీ ఏడీ డాక్టర్ ఎస్. విక్టర్

పల్లె వెలుగు -ప్యాపిలి



విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్న వెటర్నరీ ఏడి విక్టర్

పదవ తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో అనవసరమైన ఆందోళనకు లోనుకాకుండా, ప్రశాంత చిత్తంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్యాపిలి ఏరియా వెటర్నరీ హాస్పిటల్ అసిస్టెంట్ డైరెక్టర్ (పశుసంవర్ధక శాఖ) డాక్టర్ ఎస్. విక్టర్ పిలుపునిచ్చారు. సోమవారం ప్యాపిలి మండలం ఏనుగుమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన '100 రోజుల యాక్షన్ ప్లాన్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ విక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తనపై తాను నమ్మకం ఉంచుకోవాలని, పూర్తి ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధమైనప్పుడే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని ఆయన ధైర్యం చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళికను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమయాన్ని వృథా చేయకుండా ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించాలని సూచించారు. పరీక్షలు అంటే భయం కాదని, అది ఒక మైలురాయి మాత్రమేనని పేర్కొన్నారు. ప్రశాంతమైన మనసుతో చదివిన అంశాలు ఎక్కువ కాలం గుర్తుంటాయని వివరించారు.రాబోయే వార్షిక పరీక్షల్లో ఏనుగుమర్రి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి గ్రామానికి, పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

మహానంది, పల్లె వెలుగు



మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని శివరామకృష్ణ విద్యాలయంలో చెంచి రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని శాంతిరాం ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ శిబిరంలో 200 మందికి పైగా పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఇటువంటి శిబిరాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు సూచించారు. సేవ దృక్పథంతో ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు.



# కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లో ఐసిడిఎస్ కు నిధులు పెంచాలి







నెలకు 26 వేల రూపాయలు వేతనం అమలు చేయాలి.

ప్రాజెక్ట్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం

ఆదోని (పల్లె వెలుగు):

ఈరోజు ఆదోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో వరలక్ష్మి, సరోజ, అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో, సిఐటియు అధ్యక్ష కార్యదర్శి తిప్పన్న, పి ఎస్ గోపాల్, మండల అధ్యక్షులు జె రామాంజనేయులు మీరు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 ఐసిడిఎస్ కు నిధులు తగ్గించిందని, బడ్జెట్ పెంచాలని బడ్జెట్ పెరుగుదల ఉన్న గతం కంటే ఇప్పుడు తగ్గించడం వల్లన ఐసిడిఎస్ కు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను ఎల్లన్న అమలు చేసి అంగన్వాడీలకు సుప్రీంకోర్టు ప్రకారం కనీస వేతనం నెల 26 వేల రూ పెంచే విధంగా బడ్జెట్ కేటాయించాలని, గ్రాచుటీ సౌకర్యాలు పెంచాలని, కాబట్టి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ కు బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి నాయకురాలు పద్మ, రిజ్వానా, కరుణ, లలిత, శాంతి, సోమక్క లక్ష్మీదేవి, రాజేశ్వరి, రాధా,తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రవేత్తలుగా ఎదగాలి: నారాయణ పాఠశాల సైన్స్ ఎక్స్‌పోలో శ్రీనివాస్ రెడ్డి

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

అలరించిన నారాయణ విద్యార్థుల వినూత్న ప్రయోగాలు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో





విద్యార్థుల్లో దాగి ఉన్న అపారమైన సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రయోగాత్మక విద్య ఎంతో దోహదపడుతుందని నారాయణ విద్యాసంస్థల క్లస్టర్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక గాయత్రీ ఎస్టేట్‌లోని నారాయణ ఒలింపియాడ్ పాఠశాలలో నిర్వహించిన 'సైన్స్ ఎక్స్‌పో'ను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులను ఆయన ఆసక్తిగా తిలకించి, విద్యార్థులను అడిగి వాటి పనితీరును తెలుసుకున్నారు. సాంకేతికతపై పట్టు సాధించాలి: అనంతరం జరిగిన సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంకేతిక నైపుణ్యం అభినందనీయమని కొనియాడారు. ప్రతి విద్యార్థిలో ఒక ప్రతిభ ఉంటుందని, దానిని గుర్తించి సరైన మార్గంలో ప్రోత్సహించడమే నారాయణ విద్యాసంస్థల లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం పాఠశాల స్థాయికే పరిమితం కాకుండా జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయి పోటీల్లో రాణించి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆకట్టుకున్న ప్రదర్శనలు: ఈ ఎక్స్‌పోలో అమృత, మోక్షిత, ఖ్యాతి, అక్షర, ప్రియ, హారిక, శరణ్య వంటి విద్యార్థులు తయారు చేసిన వినూత్న ప్రయోగాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. 9వ తరగతి విద్యార్థిని ప్రియ మాట్లాడుతూ.. సర్ సి.వి. రామన్ నోబెల్ బహుమతి పొందిన స్ఫూర్తితో ఈ ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు తెలిపింది. పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నిజేంద్ర గౌడ్, హైస్కూల్ కో-ఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, అకడమిక్ డీన్ వి. శివయ్య పాల్గొన్నారు. వారితో పాటు ఉపాధ్యాయులు సుదర్శన్ (ఇంగ్లీష్), నియామతుల్లా (ఫిజిక్స్), గీతారాణి (మాథ్స్) మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు.

# చిన్నదేవాళాపురంలో అగ్ని ప్రమాదం







ఏడు పశువులు సజీవ దహనం


బండిఆత్మకూరు పల్లెవెలుగు ఫిబ్రవరి 24:

బండిఆత్మకూరు మండల పరిధి లో ఉన్న చిన్నదేవాలాపురం గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఒక అగ్నిప్రమాదంలో ఏడు బర్రెలు సజీవ దహనమైపోయాయి. స్థానికుడైన మాబుసా అనే వ్యక్తి తనకు సబంధించిన పశువుల పాకలో దోమలను నివారించేందుకు గాను పూరిపాకలో పొగబెట్టి ఇంటికొచ్చి పడుకొన్నాడు. ప్రమాదవశాత్తు పొగ కాస్త మంటగా మారిపోయి పశువుల పాకకు నిప్పంటుకొని ఏడు బర్రెలు మంటల్లో చిక్కుకొని సజీవదహనమైపోయాయి. మరికొన్ని పశువులు గాయాలకు గురిఅయ్యాయి. దాదాపు 5లక్షల మేరకు ఆస్తి నష్టం సంభవించింది. ఈ విషయం తెలిసిన వెంటనే వెలుగోడు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు,బండిఆత్మకూరు,మొత్కూరు పశు వైద్యాధికారులు,అనూష,కిషోర్ కుమార్ రెడ్డి తమసిబ్బంది తో కలసి చిన్న దేవళాపురం గ్రామానికి చేరుకున్నారు. గాయపడిన పశువులకు, లేగదూడలకు,ప్రథమ చికిత్స లు చేశారు.బాదితుడికి ప్రభుత్వపరంగా సహాయ సహకారాలను అందజేస్తామని ఏ డి ఎ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. అగ్నిప్రమాదం సంఘటన తెలిసిన వెంటనే మండల పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి సంజీవరెడ్డి గ్రామానికి చేరుకొని భాధిత రైతు కుటుంబాన్ని పరామర్శించారు.

# ప్రపంచంలోనే అతి పొడవైన కొండచిలువ

23 అడుగుల పొడవు.. 213 పౌండ్ల బరువు





ఇండోనేషియాలోని సులవేసి ద్వీపంలో అతి పెద్ద ఆడ కొండచిలువ (రెటిక్యులేటెడ్ పైథాన్)ను గుర్తించారు. ఇది వన్యప్రాణుల శాస్త్ర ప్రపంచానికి కొత్త అధ్యాయాన్ని జోడించినట్టయ్యింది. ఈ పాముకు 'ఇబు బారన్' అని పేరు పెట్టారు. దీని అర్థం స్థానికంగా 'గ్రాండ్' లేదా 'క్వీన్ లాంటి' అని అర్థం. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్.. దీన్ని ప్రపంచంలోనే అతి పొడవైన అడవి పాముగా ప్రకటించింది. ఇది 23 అడుగుల 8 అంగుళాల పొడవు, 213 పౌండ్ల బరువు కలిగి ఉంది. నేషనల్ జియోగ్రాఫిక్ ప్రకారం.. ఈ చారిత్రాత్మక ఆవిష్కరణ వెనుక ఉన్న వ్యక్తి అన్వేషకుడు, సహజ చరిత్ర ఫోటోగ్రాఫర్ రాడు ఫ్రాంటియు. ఆయన గత రెండు దశాబ్దాలుగా బాలిలో నివసిస్తున్నాడు. ఆయన ఇంతకుముందు పెద్ద పాములనూ ఎదుర్కొన్నాడు. కానీ ఇబు బారన్ ఆయనను కూడా ఆశ్చర్యపర్చింది. నేను నా జీవితంలో ఇంత పెద్ద పామును ఎప్పుడూ చూడలేదని ఆయన చెప్పాడు. ఈ పాము ఒక దూడను సులభంగా మింగగలదనీ, బహుశా పెద్ద ఆవును కూడా తినేయగలదని ఆయన వివరించారు.

# చిన్నదేవాలాపురంలో మూగ (జీవుల) రోదన

**బండిఆత్మకూరు పల్లెవెలుగు ఫిబ్రవరి 24:**

ఒకటి కాదు...రెండు కాదు...ఏకంగా ఏడు పశువులు (బర్రెలు) అగ్ని మంటలలో పడి సజీవ సమాధి అయిపోయాయి.ఆదివారం అర్ధరాత్రి చిన్నదేవాలాపురం గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించి పశువులు మంటల్లో పడి మాడి మసి అయిపోయాయి. గ్రామాలలో రాత్రి పూట పశువులు దోమల బారిన పడకుండా ఉండేందుకు పాడిరైతులు అష్ట కష్టాలు పడుతూవుంటారు.పశువుల పాకచుట్టూ దొమతెర గుడ్డలు కట్టేసి లోపల పొగ బెడుతూ ఉంటారు. ఈ కోవలోనే పాడిరైతు మాబుసా కొట్టంలో పొగబెట్టి ఇంటికొచ్చి పడుకొన్నాడ ని తెలుస్తోంది.ఈ కాస్త ఆజాగ్రత్తే ప్రమాదానికి దారి తీసింది. పొగ రూపంలో తమ ప్రాణాలు మరి కాసేపట్లో గాలిలో కలిసిపోతాయన్న ప్రమాదాన్ని ఆ నోరు లేని మూగజీవులు గుర్తించలేక పోయాయి. పొగ కాస్త నిప్పుగా మారపోవడంతో నిప్పుల సెగలతో మూగజీవులు విలవిలలాడిపోయాయి. క్షణాల్లోనే ఏడు పశువులు మంటల్లోనే సజీవదహనమయి పోయాయి. ఈ మంటల సెగల కారణంగా పక్కనున్న పశువులు పెనుగులాడడంతో సుబ్బారాయుడు అనే వ్యక్తి నిదుర లేచాడు. పూరి పాక కాలిపోతుందన్న





విషయాన్ని గుర్తించి వెంటనే రైతు మాబుసా ను నిద్దుర లేపాడు.లేచి వచ్చి చూసేసరికే ఏడు పశువులు కాస్త అగ్నికి ఆహుతి అయిపోయాయి. వీటితో పాటు మరో మూడు కాలిన గాయాలతో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నాయి. మరొక ఏడు ఎనిమిది పశువులు గాయాలకు గురై మూగగా రోధిస్తున్నాయి. మరికొన్ని లేగ దూడలకు కళ్ళు కాలిపోయాయి. వచ్చిపోయే జనాలను చూస్తూ పశువులు మూగగాను మౌనం గాను బిత్తర చూపులు చూస్తూ, కాలిన గాయాలతో తల్లడిల్లిపోతున్నాయి. రైతు మాబుసా కుటుంబం పాడిపశువులను ఆధారం చేసుకుని ఏళ్ల తరబడి నుండి జీవనం కొనసాగిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పశువులు మృత్యువాత పడటంతో కుటుంబం ఆందోళనలో పడిపోయింది. మండల పరిషత్ అధ్యక్షులు దే రెడ్డి సంజీవరెడ్డి చిన్నదేవపురం గ్రామాన్ని సందర్శించి బాధిత పాడి రైతు మాబుసాను పరామర్శించారు. సంఘటన తెలిసిన వెంటనే పశువైద్య శాఖకు చెందిన వెలుగోడు సహాయ సంచాలకులు, వెంకటేశ్వర్లు వైద్యాధికారులు అనూష, కిషోర్ కుమార్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పశువులకు వైద్య సేవలను అందిస్తున్నారు. గ్రామాలలో దోమల బెడదను నివారించడంలో అధికారులు వైఫల్యం చెందుతున్నారని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# జనగణన శిక్షణకు అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో నిర్వహించనున్న జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ నెల 24, 25, 26 తేదీలలో మూడు రోజులపాటు జిల్లా స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో జనగణన శిక్షణ కార్యక్రమంపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, శిక్షణ కార్యక్రమానికి సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరై, అందించే మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమం అయ్యలూరు మెట్టలోని ఎస్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించబడుతుందని, ప్రతిరోజూ



ఉదయం 9.00 గంటలకల్లా హాజరు కావాలని స్పష్టం చేశారు. అధికారులకు ఎటువంటి సెలవులు లేదా మినహాయింపులు అనుమతించబడవని తెలిపారు. జిల్లా కలెక్టర్ (ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్), జాయింట్ కలెక్టర్, డిఆర్‌ఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సబ్ డివిజనల్ స్థాయి ఆర్డీఓలు, సబ్ కలెక్టర్లు, మండల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, డిప్యూటీ తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ శిక్షణకు హాజరుకావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మొత్తం 164 మంది అధికారులను మూడు బ్యాచ్‌లుగా విభజించి, పూర్తి స్థాయి ఆన్‌లైన్ మరియు హ్యాండ్స్-ఆన్ విధానంలో శిక్షణ అందించనున్నట్లు కలెక్టర్ వివరించారు. ముఖ్యంగా సిఎంఎంఎస్ యాప్ ద్వారా ఎన్యుమరేటర్లకు ఆర్డర్లు జారీ చేయడం, బ్లాక్‌ల విభజన, డేటా నమోదు విధానం వంటి కీలక అంశాలపై రాష్ట్ర స్థాయి బృందం ప్రత్యక్షంగా శిక్షణ అందించనుందని కలెక్టర్ తెలిపారు.హహ జనగణన వంటి జాతీయ ప్రాధాన్యత కలిగిన కార్యక్రమం విజయవంతం కావాలంటే అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, శిక్షణలో చురుకుగా పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# రైతులతో రాజకీయ చెలగాటం

**జిల్లా బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు బిజ్జం**

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 24 :**

యూరియా పంపిణి విషయంలో కొందరు నాయకులు రాజకీయ చెలగాటం ఆడుతున్నారని నంద్యాల జిల్లా బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు బిజ్జం వెంకటసుబ్బారెడ్డి ఆరోపించారు. సోమవారం బండి ఆత్మకూరులో ఒక సమావేశంలో బిజ్జం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు యూరియా పంపిణీ విషయంలో ఎలాంటి కొరత లేకుండా మంజూరు చేస్తున్నారని ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడం జరిగిందని బిజ్జం పేర్కొన్నారు. కానీ నంద్యాల జిల్లాలో అనేక గ్రామాలలో యూరియా కొరత ఉందంటూ లేనిపోని రాద్ధాంతాలను సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. పల్లె ప్రాంతాలలో యూరియా కొరత ఏర్పడేందుకు కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే కారణమని దుష్ప్రచారం చేయడం బాధాకరమని అన్నారు. ఇలాంటి సంఘటనలతో ప్రతిపక్ష పార్టీ నాయకులకు అవకాశం ఇచ్చి వారు



కూడా ప్రభుత్వాన్ని విమర్శించేలా అవకాశం ఇచ్చినట్లు అవుతుందని అన్నారు. రైతుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి అన్నదాతలను వ్యవసాయ రంగ విధానాన్ని ప్రపంచంలోనే దిగ్గజంగా నిలబెట్టాలని భారతదేశాన్ని ప్రపంచ శక్తిగా మార్చాలన్న సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిరంతరం ఆలోచన చేస్తున్నారని అన్నారు. ఇందుకు భిన్నంగా గ్రామాలలో జరుగుతున్న తీరును, రైతులను మభ్య పెట్టే దిశగా ప్రయత్నాలు చేస్తూ ఉంటే జాలి కలుగుతుందని అన్నారు. రైతుల పట్ల రాజకీయ కోణంతో కాకుండా సుహృద్భావధోరణితో తెలుగుదేశం పార్టీ నాయకులు వ్యవహరించాలని బిజ్జం సూచించారు. రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని ఆరుగాలం శ్రమించే రైతన్నకు భరోసాగా నిలిస్తేనే ప్రభుత్వాలకు మొనగాడు ఉంటుందని లేదంటే గత వైసిపి ప్రభుత్వాల మాదిరి మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బిజ్జం వెంకటసుబ్బారెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వము అంటూనే జిల్లాలోని చాలా నియోజకవర్గాల్లో నామినేటెడ్ పదవుల విషయంలో బిజెపి నాయకులకు ప్రాధాన్యత కల్పించడం లేదని అన్నారు ఈ అంశాలన్నిటిని సద్విమర్శగా తీసుకొని లోటుపాట్లను సరిదిద్దుకోవాలని విజయం సూచించారు. సమావేశంలో కిసాన్ మోర్చా జిల్లా నాయకులు చిరంజీవి రెడ్డి, సాయి దత్త, నాగేశ్వర్రెడ్డి, రామచంద్రారెడ్డి,శివారెడ్డి, మధు,బొమ్మిరెడ్డి శివరామిరెడ్డి,బాలరాజు, ధర్మారెడ్డి,వెంకటయ్య, మల్లికార్జున,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ ఫోటోగ్రాఫర్ జేమ్స్ మృతికి ఘన నివాళి

**కుటుంబ సభ్యులకు రూ. 10 వేల తక్షణ ఆర్థిక సాయం అందజేత**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు నగరానికి చెందిన ప్రముఖ సీనియర్ ఫోటోగ్రాఫర్ జేమ్స్ మృతి పట్ల కర్నూలు ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. సోమవారం కల్లూరులోని ఆయన స్వగృహంలో జేమ్స్ పార్థివదేహాన్ని అసోసియేషన్ ప్రతినిధులు సందర్శించి, పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అసోసియేషన్ అండ: ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ భార్గవా చారి మాట్లాడుతూ.. జేమ్స్ మరణం స్థానిక ఫోటోగ్రాఫర్ల రంగానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం, అసోసియేషన్ తరపున జేమ్స్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ, రూ. 10,000/- (పది వేల రూపాయలు) తక్షణ ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి అక్షర ప్రవీణ్, వైస్



ప్రెసిడెంట్ దేవి హరి, బంగారు పేట రామన్న, సింధు ల్యాబ్ అధినేత సుధాకర్, దొరబాబు, సురేష్ బాబు, శశి తదితర ఫోటోగ్రాఫర్లు పాల్గొని తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**పల్లె వెలుగు -ప్యాపిలి**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రం వద్ద అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో మొదటి రోజు పరీక్ష సజావుగా సాగింది.ఈ పరీక్షకు మొత్తం 166 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, వారిలో 148 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. మిగిలిన 18 మంది విద్యార్థులు గైరుహాజరైనట్లు కళాశాల వర్గాలు వెల్లడించాయి. పరీక్షల నిర్వహణను అధికారులు నిశితంగా పరిశీలించారు. చీఫ్ సూపరింటెండెంట్: ఎం.డి. ముస్తాఫ్ అహమ్మద్ పరీక్షా ప్రక్రియను పర్యవేక్షించారు. డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ ఎస్. చౌడప్ప పరీక్షా కేంద్రంలో నిబంధనల అమలును తనిఖీ చేశారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా తాగునీరు, వెలుతురు వంటి కనీస వసతులను కళాశాల యాజమాన్యం కల్పించింది. నిబంధనల ప్రకారం పరీక్షలు పారదర్శకంగా జరుగుతున్నాయని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

# దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్ల పంపిణీ

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



జి.పి.వెంకటస్వామి పెట్రోల్ స్టేషన్ యజమాని గుత్తి శ్రీహరి సౌజన్యంతో ఐదుగురు దివ్యాంగులకు, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో.నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం డేనియల్ పురం గేట్ సమీపంలో ఉన్న జి.పి. వెంకటస్వామి హిందుస్థాన్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ యజమాని గుత్తి శ్రీహరి సౌజన్యంతో 40 వేల రూపాయల విలువ చేసే మూడు చక్రాల సైకిళ్లను అయిదు మంది దివ్యాంగులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాత శ్రీహరిని నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,అధ్యక్షులు ఎం.పీ.వీ. రమణయ్యలు శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దివ్యాంగులకు అవసరమైన సహాయ సహకారాలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు. గుత్తి శ్రీహరి భవిష్యత్ లో కూడా దివ్యాంగులకు సహకారం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.పి. వెంకటస్వామి హిందుస్థాన్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ అకౌంటెంట్ మోహన్,లయన్స్ క్లబ్ సభ్యుడు రామయ్య, కార్యాలయ కార్యదర్శి ఆలా మధు, సూర్య,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మార్కెట్ ప్రసాద్ కు ఘన సత్కారం



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం, శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా పూర్తయిన సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి సహకరించిన మార్కెట్ ప్రసాద్ ను దేవస్థానం ఘనంగా సత్కరించింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమానికి అవసరమైన కూరగాయలను సమకూర్చి భక్తులకు సేవలందించడంలో మార్కెట్ ప్రసాద్ విశేష పాత్ర పోషించారు. వేలాది మంది భక్తులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమం విజయవంతం కావడంలో ఆయన చేసిన సేవలను దేవస్థానం అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి బాపిరెడ్డి రెడ్డి స్వామి వారి శేష వస్త్రంతో పాటు మెమోంటో అందజేసి మార్కెట్ ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు. సేవా భావంతో ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమానికి చేయూతనిచ్చినందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, అన్నదానం సూపరెండెంట్ టి లావణ్య, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం భక్తులకు సౌకర్యవంతంగా, విజయవంతంగా నిర్వహించబడిందని దేవస్థానం అధికారులు తెలిపారు. సేవా కార్యక్రమాలకు మార్కెట్ ప్రసాద్ వంటి దాతలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.

## ఘనంగా స్వచ్ఛభారత్ సృష్టికర్త సంత్ గాడ్గే బాబా 150వ జయంతి వేడుకలు

**అఖిల భారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో భారీగా 100 బైకులతో ర్యాలీ**





**గోస్పాడు::(పల్లె వెలుగు)**

అఖిల భారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సంతు గాడ్గే బాబా 150వ జయంతి వేడుకలు ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా 100 బైకులతో యాలూరు నుండి రజక సంఘం వారంతా నాయకులు తో బైకు ర్యాలీ తో తిరుగుతూ గోస్పాడు మండల కేంద్రమైన నంద్యాలబి కోవెలకుంట్ల జాతీయ రహదారి వరకు వచ్చి, అనంతరం అభిరుచి మధు, రజక సంఘంతో కలిసి కాలినడకతో జివిస్ ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం గోస్పాడు మండల కేంద్రంలోని జివిస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ప్రాంగణంలో సంత్ గాడ్గే బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అభిరుచి మధు పాల్గొని సంతు గాడ్గే బాబా తన జీవితాంతం సమాజ హితం కోసం పాటుపడ్డారన్నారు. అనంతరం అఖిలభారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జివిస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సభ మీటింగ్ లో మాట్లాడుతూ స్వచ్ఛభారత్ పితామహుడు సంతు గాడ్గే బాబా చరిత్రలో పరిశు భ్రతే దైవమని నిర్వహించిన తొలి సంఘ సంస్కర్త అని అన్నారు. పకృతిని కాపాడుకోవాలని చెప్పినా, పర్యావరణ వాది ఆయన జీవిత చరిత్ర నేటి, రేపటి యువతరానికి స్ఫూర్తిదాయకమని ఆయన వివరించారు. ఆయన సన్యాసిగా జీవనం కొనసాగిస్తూనే ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి, అందులో భాగంగా పరిసరాలు పరిశుభ్రత, విద్యా దానం, కుల వివక్ష నిర్మూలన, జంతుబలిని నిషేధించడం ఈ అంశాలపై జీవితాంతం పోరాటం చేశారు. ఆయన 150 పాఠశాలలు ఏర్పాటు చేసినందుకు ఆయన సేవలను గుర్తించి, మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలో ఆయన పేరుమీద ఒక విశ్వవిద్యాలయం కూడా ఏర్పాటు చేశారన్నారు. ఆ గౌరవంతోనే భారత ప్రభుత్వం స్వచ్ఛభారత్ అనే కార్యక్రమాన్ని ఆయన పేరు మీదనే నిర్వహించడం జరిగిందన్నారు. ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన హాజరైన నాయకులకు,రజక సంఘ వారికి ప్రత్యేకంగా ఆహ్వానించి, పలు రకాల వంటకాలతో అతిథ్యం కల్పించారు. ఇంతటి కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన అఖిలభారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యంను రజక సంఘం వారు, నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రెడ్డి, ఓ బి సి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, బంగారయ్య, శ్రీరాములు , రజక సంఘం నాయకులుచిన్న నాగయ్య, మద్దిలేటి ,సుబ్బయ్య ,ఎల్లప్ప, ఆళ్లగడ్డ శంకర్, చిన్న మద్దిలేటి, సునీల్, మద్రిపల్లె నాగరాజు, ఎడవల్లి బ్రదర్స్, దొర్నిపాడు మోహన్ ,మహేంద్ర, నాగమద్దిలేటి ,తదితరులు, పాల్గొన్నారు.

## అగ్ని ఆహుతి అయిన పశుగ్రాసం

**గూడూరు పల్లెవెలుగు ఫిబ్రవరి 23**



గూడూరు మండలంలోని తూర్పు బీసీ కాలనీ లో ఓ రైతుకుచెందిన పశు గ్రాసం అగ్నికి ఆహుతి అయింది. గూడూరు పట్టణనికి చెందిన గురు రంగన్న అనే రైతు పశుగ్రాసాన్ని వాముదొడ్డిలో నిల్వ చేశాడు. ఐతే ప్రమాదవశాత్తు గడ్డి నిల్వ వాముదొడ్డికి నిప్పు అంటుకుంది. దీంతో మంటలకు పశుగ్రాసం దగ్ధమయింది.రైతు వచ్చిమంటలను ఆర్పివేశారు. ఐతేఅప్పటికే జరగాల్సిన నష్టం జరిగింది.గడ్డివాము దగ్ధంతోసుమారు రూ. 50 వేలు నష్టంవాటిల్లినట్లు రైతు రంగన్న వాపోయాడు.నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని పలు ప్రజలు వాపోయారు

## మండల పరిషత్ కార్యాలయంలో వార్డు సభ్యులకు శిక్షణ

**కేసముద్రం, ఫిబ్రవరి 23 పల్లెవెలుగు**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సోమవారం వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణలో భాగంగా రెండవ విడత 15 గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీఓ హరీష్ మాట్లాడుతూ తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 నిబంధన ప్రకారం గ్రామ పంచాయతీ విధులు బాధ్యతలు, పారిశుద్ధ్యం, చెట్లను పెంచడం, వృక్ష సంపద, వీధి దీపాల పర్యవేక్షణ, మరుగు దొడ్ల నిర్మాణాలు చేపట్టే చర్యలు, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల విధులు బాధ్యతలు అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ రాంమూర్తి, నాగార్జున, శ్రీను, రాజ్ కుమార్, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షరశాతం పెంపు దిశగా సమగ్ర చర్యలు

**మే 28 ప్రీఫైనల్ పరీక్షకు వంద శాతం మహిళల హాజరు లక్ష్యం.**

**ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ తప్పనిసరి.**

**మార్చి 1న జిల్లా సర్వసభ్య సమావేశానికి అధికారులు సిద్ధంగా వుండాలి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో అక్షరశాతాన్ని గణనీయంగా పెంచేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక అనంతరం అక్షరాంధ్ర కార్యక్రమం, ప్రభుత్వ కార్యక్రమాల్లో పాటించాల్సిన ప్రోటోకాల్ నియమాలు, అలాగే రానున్న జిల్లా సర్వసభ్య సమావేశంపై ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా అక్షరాస్యతను విస్తృత స్థాయిలో పెంచేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. జిల్లాలో మొత్తం 1,00,686 మంది మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని నిర్దేశించామని తెలిపారు. ఇందులో డిఆర్డిఏ ద్వారా 50,000 మంది, డ్వామా ద్వారా 25,686 మంది, మెప్మా ద్వారా 25,000 మంది మహిళలను చేర్చేలా ప్రణాళిక రూపొందించామని వివరించారు. ప్రతి వాలంటీర్‌కు కనీసం 10 మంది మహిళలను అనుసంధానం చేసి వారికి అవసరమైన శిక్షణ అందించాలన్నారు. ముఖ్యంగా పొదుపు సంఘాల మహిళలకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, మే 28న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్న ప్రీఫైనల్ పరీక్ష (ఐదవ మోడల్ పేపర్)కు వంద శాతం హాజరు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ తప్పనిసరి జిల్లాలో నిర్వహించే అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. శిలాఫలకాలు ఏర్పాటు చేసే సందర్భంలో హోదాల ప్రాధాన్యతను అనుసరించి వివరాలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓఎంఎస్ నెం.520, తేది 01-07-2013లో పేర్కొన్న మార్గదర్శకాలను కచ్చితంగా అనుసరించాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా సర్వసభ్య సమావేశానికి సిద్ధం కావాలి అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మార్చి 1న కర్నూలు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్, విద్యా




శాఖ, పౌర సరఫరాల శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు పూర్తి వివరాలతో, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు లేవనెత్తే అంశాలపై స్పష్టమైన వివరణ ఇవ్వడానికి అధికారులు సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా, ఈ నెల 28న నిర్వహించనున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, వయోజన విద్య సంక్షేమ శాఖ ఉపసంచాలకులు చంద్రశేఖర్, డిఎల్డిఓ శివారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషన్న తదితరులు పాల్గొన్నారు.

# డాక్యుమెంట్ అప్‌లోడింగ్ లో వేగం పెంచండి

**ఏకీకృత కుటుంబ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల అమలులో అధికారులు మరింత బాధ్యతతో, వేగవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అప్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రతి సోమవారం ప్రత్యేకంగా ఈ అంశంపై సమీక్షిస్తానని అధికారులకు సూచించారు. డాక్యుమెంట్ సబ్మిషన్ లక్ష్యాన్ని 13 లక్షల నుండి 15 లక్షలకు పెంచినట్లు తెలిపారు. పెరిగిన లక్ష్యాన్ని సాధించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ప్రతి మండల స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఏకీకృత కుటుంబ సర్వే పూర్తి చేయడానికి ఈ నెల 28 చివరి తేదీగా నిర్ణయించబడిందని పెండింగ్ లో ఉన్న లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుని ఆ మేరకు పూర్తి చేయాలని కలెక్టర్‌ఆదేశించారు. గడువు లోపు సర్వే పూర్తి చేసి వివరాలను సమగ్రంగా అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సంబంధించి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని సూచించారు. విద్యార్థులకు తాగునీరు, పారిశుధ్యం, బస్సు సౌకర్యాలు వంటి మౌలిక సదుపాయాలు సరైన రీతిలో కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లను అనుమతించవద్దని స్పష్టంగా ఆదేశించారు. ఉద్యోగుల నైపుణ్యాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఐ జి ఓ టి కోర్సులను ఏర్పాటు చేసిందని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కనీసం 40 ఐ జి ఓ టి ఆన్‌లైన్ కోర్సులను పూర్తి చేసి సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ శాఖల ద్వారా అందుబాటులో ఉన్న వాట్సాప్ సేవలను ప్రజలకు విస్తృతంగా తెలియజేసి,




ఎక్కువ మంది వినియోగించుకునేలా ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లకు సంబంధించి 3,330 ఖాతాలు ఈ కేవైసీ ప్రక్రియ చేయాల్సి ఉందని ఈ నెల 27వ తేదీలోగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలను సమయపాలనతో పూర్తి చేసి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ నిరసన కార్యక్రమం

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన పోగ్రామ్ జరిగింది ఏఐటీయూసీ జిల్లాలో సి హెచ్ సి మరియు ఏరియా హాస్పిటల్స్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు పని చేస్తుండగా పాత కాంటాక్ట్ చైతన్య జ్యోతి వెల్ఫేర్ అసోసియేషన్ వారు రెండు నెలల జీతాలు ఇవ్వాలని మరియు మూడేళ్ల నుండి పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు సరిగా లేక కార్మికులను ఇబ్బంది చేస్తూ వారు కార్మికుల పొట్ట కొట్టడం సమంజసం కాదని ఎ ఐ టి యు సి జిల్లా నాయకులు పి . మురళీధర్ మరియు ఏఐటియుసి పట్టణ నాయకులు




శ్రీనివాసులు మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సుశీలమ్మ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవమ్మలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ నాయకులు తులసమ్మ , స్వరూప రమణమ్మ సులోచన పాల్గొని కార్మికులకు రావాల్సిన బకాయిలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. కరోనా టైంలో వారు ప్రాణాలు లెక్క చేయక ప్రజల ప్రాణాలు కాపాడి ప్రజలే మా దేవుళ్ళు ప్రజల సేవే మా సేవ అని సేవ చేసినా కార్మికులను 50 ఏళ్లు నిండి నాయని తొలగించడం కొత్తకొచ్చిన కాంట్రాక్ట్ విధానాలు సరైనవే కాదు. కాబట్టి పాత కార్మికులను తొలగించిన వారిని విధుల్లోకి తీసుకొని వారితో పనిచేయించుకొని మరియు హాస్పటల్ డెవలప్మెంట్ కోసం నిరంతరం సేవ చేసిన కార్మికులను కడుపు కొట్టడం సమంజసం కాదని పై నాయకులు హెచ్చరించారు.

# గడివేముల దివ్యాంగ విద్యార్థి లడక్ జాతీయ శిక్షణకు ఎంపిక

**పల్లెవెలుగు**

గడివేముల: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివే విద్యార్థి డి మౌలాలి ఎవరెస్టు అధిరోహణ లక్ష్యంగా రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయి హై ఆల్టిట్యూడ్ ట్రైనింగ్ కు అర్హత సాధించాడు. డిసెంబర్ 6 వ తేదీన నంద్యాల జిల్లాలో జరిగిన జోనల్ అడ్వెంచర్స్ స్పోర్ట్స్ లో ఎంపికై అనంతరం కడప జిల్లా గండికోటలో నెల రోజుల శిక్షణ పూర్తి చేసి హిమాలయ ప్రాంతం లడక్ లో జాతీయ శిక్షణకు ఎంపిక కావడం జరిగింది. ఫిబ్రవరి 23/02/2026 వ తేదీ నుండి 06/03/2026 వరకు ఈ విద్యార్థికి లడక్ లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ విద్యార్థిని జిల్లా అధికారులు మాధవి లత, ప్రసన్నకుమార్, జగన్ మోహన్ రెడ్డి లు



ఆదివారం రాత్రి నంద్యాల రైల్వే స్టేషన్ లో రైలు ఎక్కించి అభినందనలు తెలిపారు . శిక్షణకు ఎంపికైనందుకు డీఈవో జనార్దన్ రెడ్డి, డిప్యూటీ డిఈఓ శంకర ప్రసాద్, ఎంఈఓ లు సుబ్బరామిరెడ్డి, రాజేంద్రప్రసాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు మరియు ప్రత్యేక ఉపాధ్యాయులు పక్కిరి సాహెబ్, ఆంజనేయులు ఎంపిక అయిన విద్యార్థి మౌలాలి ని అభినందించడం జరిగింది.

# అంతర్జాతీయ ఆర్చరీ విజేతలకు మంత్రి టీజీ భరత్ అభినందనలు

**దక్షిణాసియా పోటీల్లో పతకాల పంట పండించిన 'జ్ఞాని ఆర్చరీ అకాడమీ'**

**రాష్ట్రానికి, దేశానికి కీర్తి తెచ్చిన చిన్నారులను ప్రశంసించిన మంత్రి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



దక్షిణాసియా ట్రెడిషనల్ ఆర్చరీ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన 'జ్ఞాని ఆర్చరీ అకాడమీ' క్రీడాకారులను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్ ఘనంగా అభినందించారు. ఇటీవల నిర్వహించిన సౌత్ ఏషియన్ ట్రెడిషనల్ ఆర్చరీ ఛాంపియన్షిప్‌లో పతకాలు సాధించిన యువ క్రీడాకారులను ఆయన ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయి వేదికలపై దేశ కీర్తి పతాకాన్ని ఎగురవేస్తున్న విద్యార్థుల కృషి అభినందనీయమన్నారు. భవిష్యత్తులో వీరు మరింత కష్టపడి ఒలింపిక్ స్థాయి పతకాలు సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, భారతదేశానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. విజేతలు వీరే: మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా ప్రత్యేక అభినందనలు అందుకున్న క్రీడాకారుల వివరాలు ఇలా ఉన్నాయి: నంది రెడ్డి గుణీత్ రెడ్డి: అండర్-12 విభాగంలో విజేతగా నిలిచారు. నంది రెడ్డి రియాంచ్ రెడ్డి: అండర్-8 విభాగంలో పతకం సాధించారు. వై. విమల్ కుమార్: అండర్-10 విభాగంలో విజయం సాధించి ప్రతిభ చాటారు. కోచ్, నిర్వాహకులపై ప్రశంసలు: క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీర్చిదిద్దిన కోచ్ వజ్రరాజును మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. అలాగే అకాడమీ జాయింట్ సెక్రటరీ వై. శ్రీరాములు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్. వేణుగోపాల్ రెడ్డిల కృషిని కొనియాడారు. అకాడమీలో అందిస్తున్న క్రమశిక్షణతో కూడిన శిక్షణే ఈ విజయాలకు మూలమని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండండి








**రీఓపెన్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించండి.**

**పిజిఆర్ఎస్‌లో 311, రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 176 అర్జీల స్వీకరణ.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆమె అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.దఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు ప్రభుత్వంపై నమ్మకంతో తమ సమస్యలను సమర్పిస్తారని, వాటి పరిష్కారంలో నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదన్నారు. ప్రస్తుతం 53 దరఖాస్తులు ఇంకా ఓపెన్ చేయలేదని, వాటిని తక్షణమే పరిశీలించాలని సూచించారు. అర్జీదారుల అసంతృప్తి కారణంగా 283 దరఖాస్తులు రీఓపెన్ అయ్యాయని, అలాంటి అర్జీలపై సంబంధిత శాఖాధికారులు ప్రత్యేక దృష్టి సారించి సంతృప్తికర పరిష్కారం అందించాలని ఆదేశించారు. ఇంకా 2,455 దరఖాస్తులు పరిష్కార దశలో ఉన్నాయని, నిర్ణీత గడువులోగా వాటిని పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధుల ద్వారా వచ్చిన అర్జీలను కూడా అదే ప్రాధాన్యతతో పరిష్కరించడం అధికారుల బాధ్యత అని తెలిపారు. పీజీఆర్ఎస్‌లో స్వీకరించిన ముఖ్య అర్జీలు మిడ్తూరు మండలం మంచాలకట్ట గ్రామానికి చెందిన కె. రమణా రెడ్డి, సర్వే నం. 485లో ఉన్న తన 7 ఎకరాల భూమిలో 4 ఎకరాలపై విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడంతో తగిన నష్టపరిహారం అందలేదని కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన సంగిరెడ్డి శివమ్మ, సర్వే నం. 119, 120లలో ఉన్న 2.50 ఎకరాల భూమికి భర్త మరణించిన నేపథ్యంలో తన పేరుపై పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని అభ్యర్థించారు. సిరివెళ్ల మండలం మహాదేవపురం గ్రామానికి చెందిన ముల్లా మహబూబ్ బీ, సర్వే నం. 526/2ఎలో ఆన్‌లైన్‌లో భూవిస్తీర్ణం తక్కువగా నమోదైన విషయాన్ని సరిదిద్దాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 311 మంది అర్జీదారులు తమ సమస్యలను నమోదు చేసుకున్నారు. స్వీకరించిన అర్జీలన్నింటినీ సంబంధిత శాఖలకు ఎండార్స్ చేస్తూ, నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 176 అర్జీలు భూ సంబంధిత సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ సమర్థవంతంగా పనిచేస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయిలోనే సమస్యలను పరిశీలించి వేగంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 176 అర్జీలు స్వీకరించబడినట్లు వివరించారు. వాటిలో రెవెన్యూ, గ్రామ, వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి - 5, అడంగల్ సవరణలు - 59, చుక్కల భూముల క్రమబద్ధీకరణ మరియు 22-ఎ భూములు - 13, అసైన్డ్ భూములు మరియు భూఆక్రమణలు - 33, రెవెన్యూ కోర్టు విచారణలు మరియు ఆర్ఓఆర్‌కు సంబంధించినవి - 26, సర్వే మరియు రీ-సర్వే అంశాలు - 38, దేవాదాయ మరియు వక్ఫ్ భూములు - 2 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 88 ఫిర్యాదులు

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తాం.**

**జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్.**

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.





నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 23-02-2026) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 88 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ గారు స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులలో కొన్ని.... 1).నాకు నందమూరి నగర్ నందు ప్రభుత్వం వారు మూడు సెంట్ల స్థలం మరియు పట్టాను మంజూరు చేయడం జరిగింది. సదరు స్థలంలో మహబూబ్ బాషా అనే వ్యక్తి అక్రమించుకొని దౌర్జన్యంగా రేకులు వేయడం జరిగింది. నేను అడిగితే నాపై దౌర్జన్యం చేస్తున్నాడని నాకు న్యాయం చేయండని షేక్ .వహీదాభి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2).గడిగరేవుల గ్రామానికి చెందిన పసుల.రాజు అనే వ్యక్తి నా వద్ద నుండి 9 పొట్టేలను తీసుకొని వెళ్లి డబ్బులు అడిగితే ఇవ్వకుండా బెదిరిస్తున్నాడని నాకు న్యాయం చేయండని కొండజూటూరు గ్రామానికి చెందిన ఓబులేసు జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. 3).నాకు చాగలమర్రి మండలం శెట్టివీడు గ్రామ పొలిమేరలో పొలం కలదు. సదరు పొలంనకు 60 సంవత్సరాల నుండి వెళ్తున్న దారిలో వెళ్లకుండా అడ్డంకులు కలిగిస్తూ బెదిరిస్తున్నాడని మాకు న్యాయం చేయండని శెట్టివీడు గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 4).నేను ఆళ్లగడ్డ పట్టణంలో ఉంటున్నాను మా ఇంటిని ఆక్రమించుకోవాలని దస్తగిరి నన్ను నా కుటుంబ సభ్యులను దుర్భాషలాడుతూ బెదిరిస్తున్నాడని నాకు న్యాయం చేయండని నాగ పుల్లయ్య జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

రాయచోటి/మదనపల్లె అర్బన్

సోమవారం ప్రారంభమైన ఇంటర్మీ డియట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఒక నిమి షం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోకి అను మతించం అనే అధికారులు చెప్పడంతో విద్యార్థులందరూ 30 నిమిషాలు నిమిషాలు ముందుగా హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 15,203 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా అందులో 14,442 మంది విద్యార్థులు హాజరు కాగా 761 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. వీరిలో జనరల్ విభాగానికి 14,012 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా, 13,420 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారు. జిల్లా వ్యాప్తంగా 700 పరీక్ష కేంద్రాలలో ఇంటర్ పరీక్షలు నిర్వహించారు. ఉదయం 9 గంటలకే పరీక్ష ప్రారంభం కాగా విద్యార్థులు 8 గంటలకే ఆయా పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు.



# రైతు పుట్టెడు పంట పండించాడంటే నాడు ఘనం,నేడు ఎక్కువ పండించాడంటే ఆదర్శ రైతు

**-ఎకరానికి 14క్వింటాళ్ల శనగ దిగుబడులు**

**ఉమాపతి నగర్ గ్రామంలో ఆదర్శరైతుగా వంకాయలపాటి ప్రసాద్ బాబు**

**ఎర్రశనగ బస్తాలతో వంకాయలపాటి ప్రసాద్ బాబు**

**శనగ పంటను చూపుతున్న రైతు వంకాయలపాటి ప్రసాద్ బాబు**





దొర్నిపాడు ఫిబ్రవరి 23 పల్లె వెలుగు న్యూస్

రైతు ఎకరానికి పుట్టెడు పంట పండించాడంటే నాడు ఘనం, నేడు అదే రైతు ఎక్కువ పంట పండిస్తే ఆదర్శ రైతుగా చెబుతున్నారు,గత పదేళ్లుగా శనగ పంట రైతుకు ఏమాత్రం కలిసి రావడం లేదు. అయినా రైతులు పట్టువదల కుండా పంటను సాగు చేస్తూవస్తున్నారు. ఎందుకంటే 90 రోజుల పంటే కావడంతో అన్నిపంటలకంటే కాస్త రైతులకు సాగులో భాగంగా సులువుగా ఉంటుంది. ఈసారి అధిక వర్షాలతో శనగ పంట సాగు నెల రోజుల ఆలస్యమైందీ. దీంతో దిగుబడులపై కంగారు పడుతూనే ధైర్యంగా రైతులు ముందుకు సాగారు. ఇంకేముంది రైతులు ఎన్నడూ ఊహించని దిగుబడులు అందుకున్నారు. మండలంలోని ఉమాపతినగరం గ్రామానికి చెందిన వంకాయలపాటి ప్రసాద్ బాబుఅనే రైతు ఎకరానికి 14క్వింటాళ్ల దిగుబడులు సాధించి ఆదర్శంగా నిలిచారు. ఆర్ఎఆర్ఎస్ నంద్యాల వారు ఇచ్చిన ఎన్బీసీబీ857 అనే ఎర్రశనగ రకాన్ని 8 ఎకరాల్లో సాగు చేశాడు. ఎకరానికి 105,20 క్వింటాళ్లు వచ్చాయి. అంటే ఎకరానికి 13.10 క్వింటాళ్ల దిగుబడులు వచ్చాయి. అలాగే ఎన్బీసీబీ 810 అనే తెల్లశనగ 14 ఎకరాల్లో సాగు చేశాడు. ఇవీ కూడా 196 క్వింటాళ్ల దిగుబడులు వచ్చాయి. దీంతో గుంటూరు లాంఫామ్, నంద్యాల ఆర్ఎఆర్ఎస్ అధికారులు పంటను చూసి రైతును అభినందించారు. ఈ విత్తనాలను ప్రత్యేకంగా సీడ్ విత్తనాలుగా ఉపయోగిస్తామని రైతుతో అధికారులు చెప్పారు. ఎకరానికి 12 బస్తాలు వస్తే పుట్టెడు వచ్చాయనే వారు. గత పదేళ్లుగా ఎన్నడూ శనగ పంటలో పుట్టెడు దాటింది లేదు. రైతు ప్రసాదు బాబు మాట్లాడుతూ గత 36 ఏళ్లుగా ఆక్వావైపుగా ఉండేవాడినని ప్రస్తుతం తిరిగి 36 ఏళ్ల తర్వాత శనగ పంటను సాగు చేస్తే పుట్టెడు దాటడం ఆనందంగా ఉందన్నారు. కానీ ఎకరానికి పెట్టుబడులు రూ.30వేలు వచ్చాయని దిగుబడులు బాగున్నా ఆశించిన ధర లేదని ప్రభుత్వం కనీసం మద్దతు ధరకు కొనుగోలు చేస్తే రైతుకు గిట్టుబాటు వస్తుందన్నారు. కౌలురైతులకు మాత్రం మంచి దిగుబడులు వచ్చినా ఫలితం లేదన్నారు.నంద్యాల వారు ఇచ్చిన ఎన్బీసీబీ857 అనే ఎర్రశనగ రకాన్ని 8 ఎకరాల్లో సాగు చేసి అధిక దిగుబడి సాధించాను అన్నారు, ఎన్ని వ్యాపారులు చేసిన వ్యవసాయం చేయడంలో ఉన్న ఆనందం ఏ రంగంలో దొరకదని ఒక రైతుగా చెబుతున్నానన్నారు, రైతుగా పంటలు పండిస్తూ గ్రామానికి సేవ చేయాలనే దృఢ సంకల్పంతోసుమారు పది లక్షల రూపాయల వ్యయంతో గత ఆరు సంవత్సరాల క్రితం తాగునీటి సౌకర్యాన్ని ప్రజలకు అందించాను అన్నారు,

# ఎం.బి.బి.ఎస్ పట్టా అందుకున్న బుజనూరు గ్రామానికి చెందిన కుమ్మరి జ్యోతిర్మయి

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక



నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలం బుజనూరు గ్రామానికి చెందిన తల్లిదండ్రులు కుమ్మరి మహేశ్వరి,కుమ్మరి మద్దిలేటి,వారి పుత్రిక చదువులో చిన్నప్పటి నుంచి ప్రతిభ కనపరుస్తూ గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో 10వ తరగతిలో మండల టాపర్ గా నిలిచిన ఈ విద్యార్థిని తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో తనదైన శైలిలో విద్యను అభ్యసిస్తూ ఇంటర్లో గడివేముల మోడల్ స్కూల్ అండ్ కాలేజ్ లో బైపీసీ మంచి మార్కులతో సాధించి నీట్ ఎగ్జామ్ లో ప్రతిభ కనబరిచి ఎంబిబిఎస్ సీటు సాధించి శాంతిరాం మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకుని తన సహచర తోటి విద్యార్థులతో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో( ఎంబి.బి.ఎస్) పట్టా అందుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందని ఆమె తెలియజేశారు. చిన్నప్పుడు నుంచి తల్లిదండ్రులు సహకారంతో ప్రతి సంవత్సరము తన విద్యలో ప్రతిభ కనబరుస్తూ మెరుగైన మార్కులు సాధించి ముందుకు సాగుతూ సామాన్య కుటుంబానికి తల్లిదండ్రులు గ్రామంలో కిరణం వ్యాపారం కొట్టు నడుపుతున్న ఈ పేద విద్యార్థిని ఎంబిబిఎస్ పట్టా సాధించడం గ్రామ ప్రజలకు ఎంతో గర్వకారణం ఉందని తమ తల్లిదండ్రులు మద్దిలేటి మరియు తల్లి మహేశ్వరి ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాంతిరామ్ మెడికల్ కాలేజ్ నంద్యాల యాజమాన్యం సహచర సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీల ఉద్యమబాట

కడప అర్బన్ కడప నగరంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు ఎదు సోమవారం అంగన్వా డీలు రిలే దీక్షలను ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23, 24 ప్రాజెక్ట్ కార్యాలయాల వద్ద, 25, 26వ తేదీ కలెక్టర్ ఎదుట, జిల్లాలోని అన్ని ప్రాజెక్టుల వద్ద రిలే దీక్షలు నిర్వహిం చనున్నా మని చెప్పారు. ఏళ్ల తరబడి అంగన్వాడీలు సేవలు అందిస్తున్నారని, ఐదు సంవత్సరాల నుంచి ఒక్క పైసా కూడా వేతనం పెంచలేదని వాపోయారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వాలని, రిటైర్డ్ అయిన వారికి గ్రాడ్యుటి ఇస్తామన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# 100వ రోజుకు చేరుకున్న ఆదోని జిల్లా సాధన నిరాహార దీక్ష

**ఆదోని జిల్లా ప్రకటించకపోతే కూటమి ప్రభుత్వం కుండబద్దలే**

**పశ్చిమ ప్రాంత అభివృద్ధి సాధన జేపీసీ ఆదోని జిల్లా సాధన పోరాట కమిటీ**





**ఆదోని (పల్లె వెలుగు):**

100 రోజుల రిలే నిరాహార దీక్షతో ఉగ్రరూపం దాల్చిన జిల్లా ఉద్యమంలో 100 సంవత్సరాల పోరాట చరిత్ర గల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో 100వ రోజు దీక్షలో వందమంది కూర్చున్నారు.పశ్చిమ ప్రాంత అభివృద్ధి సాధనకై జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు నేడు 100వ రోజుకు చేరుకున్న సందర్భంగా ఆదోని పట్టణంలోని తిమ్మారెడ్డి బస్టాండ్ సెంటర్ నందుగల ఏఐవైఎఫ్ కార్యాలయం నుండి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. పశ్చిమ ప్రాంతమైన ఐదు నియోజకవర్గాల సమగ్ర అభివృద్ధి సాధనకై ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం అభివృద్ధి చెందాలంటే పరిపాలనా సౌలభ్యం అవసరమని, అందుకు ఆదోని జిల్లాగా ప్రకటించడం తప్పనిసరి అని జేఏసీ నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ కుంభాలపై నినాదాలు రాసి ప్రతీకాత్మకంగా నిరసన తెలియజేశారు. డప్పులు, డోలు వాయిద్యాలు, గురవయ్యల ఆటలు-పాటలతో ఉద్యమానికి ప్రత్యేక ఉత్సాహం నింపారు. వంద సంవత్సరాల పోరాట చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని 100వ రోజు రిలే నిరాహార దీక్ష శిబిరంలో కూర్చున్న వారి పేర్లు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కే రమేష్ కుమార్ డిహెచ్పిఎస్ జిల్లా సమితి సభ్యులు ఏ విజయకుమార్ ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి జి అంజిత్ గౌడ్ ఆటో వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు ఈ రామకృష్ణ ఏ శంకర్ సి నరసింహ ఎన్ ఈరన్న శ్రీరాములు బి రవి ప్రజానాటమండలి నాయకులు కే ఈరన్న ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి టి. వీరేష్ నాయకత్వం వహించారు. ఆదోని జిల్లాగా ప్రకటించే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.జేఏసీ నాయకులు మాట్లాడుతూఈ ప్రాంతానికి చెందిన పాలకపక్షం, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు తమ పదవులకు రాజీనామాలు చేసి జిల్లా ఉద్యమానికి బహిరంగ మద్దతు ప్రకటిస్తూ ప్రజా ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఆదోని జిల్లాగా ప్రకటించే వరకు ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని జేఏసీ నాయకులు రఘురామయ్య,అశోక్ ఆనంద్ రెడ్డి,కృష్ణమూర్తి,వీరేష్, కమతం వెంకటేష్, పగడాల కోదండ, గోపాల ఆచారి,రామకృష్ణ దస్తగిరి సుజ్ఞానమ్మ ,రామలింగ, దండి ఎల్లయ్య విద్యార్థి సంఘం నాయకులు పగడాల రమేష్ ఉదయ్ తిరుమలేష్ మాట్లాడుతూ హెచ్చరించింది.

# అర్జీదారుల సంతృప్తియే పరమావధిగా సమస్యలు పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు వచ్చే అర్జీలను నాణ్యతతో, నిర్ణీత గడువులోపు పరిష్కరించి అర్జీదారులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌తో కలిసి ఆమె ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అధికారులకు కలెక్టర్ కీలక ఆదేశాలు: ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని స్పష్టం చేశారు. ప్రధానంగా ఈ క్రింది అంశాలపై దిశానిర్దేశం చేశారు: గడువులోగా పరిష్కారం: ఏ ఒక్క అర్జీ కూడా నిర్ణీత గడువు దాటకూడదు. రీ-ఓపెన్ కాకూడదు: సమస్యను పరిష్కరించేటప్పుడు నాణ్యత పాటించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అర్జీలు మళ్లీ 'రీ-ఓపెన్' కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఫీడ్‌బ్యాక్ ముఖ్యం: అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్య తీవ్రతను తెలుసుకోవాలని, పరిష్కారం తర్వాత వారికిచ్చే ఎండార్స్‌మెంట్ చాలా స్పష్టంగా ఉండాలని సూచించారు. పెండింగ్ ఉండకూడదు: 'ఎట్ టు వ్యూ' లో అర్జీలు ఉంచుకోకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా వచ్చే అర్జీలను కూడా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డీఆర్వో సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా ఇంటర్ పరీక్షలకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు







**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నేటి నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా పోలీస్ యంత్రాంగం పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను కఠినంగా అమలు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతను కట్టుదిట్టం చేయడం జరిగింది. విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి సెల్‌ఫోన్లు, స్మార్ట్ వాచీలు లేదా ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకువెళ్లకుండా సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేని, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా నంద్యాల సబ్ డివిజన్ ఎం ఎస్ పి ఎం.జావళి ఐపీఎస్ నంద్యాల పట్టణ కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను స్వయంగా సందర్శించి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులను సిబ్బందిని ఆదేశించడం జరిగింది. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో మాల్‌ప్రాక్టీస్‌కు తావులేకుండా ఉండేందుకు, పరీక్షలు ముగిసే వరకు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేసేలా చర్యలు తీసుకున్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం జరిగింది.

# కేసీ కెనాల్ కు సాగునీరు విడుదల చేయించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**






నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల, జూపాడు బంగ్లా మండలాల కేసీ కెనాల్ ఆయకట్టు రైతుల విన్నపం మేరకు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి జిల్లా కలెక్టర్ ద్వారా సోమవారం సాగునీరు విడుదల చేయించారు. ముచ్చుమర్రిలో గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా శుక్రవారం కేసీ కెనాల్ ఆయకట్టు రైతులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికీ రెండు తడులు నీరు పెడితే పంట చేతికి వస్తుందని, నీరు పెట్టకపోతే పంట రాక ఎండిపోయి తీవ్రంగా నష్టపోతామని విన్నపం చేశారు. వెంటనే రైతుల సమస్య ను నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి దృష్టికీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెచ్చారు. దీంతో జిల్లా కలెక్టర్ కేసీ కెనాల్ అధికారుల ద్వారా రైతుల పంటల వివరాలు సేకరించి రైతుల సమస్య అర్థం చేసుకున్న జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సోమవారం మల్యాల ఎత్తిపోతల పథకం నుంచి ఒక పంపు, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా ఒక పంపు నుంచి కేసి కెనాల్ కు సాగునీరు విడుదల చేశారు. నీళ్లు లేక కేసీ కెనాల్ ఆయకట్టు ఎండిపోతుందన్న విషయం తెలుసుకొని సకాలంలో స్పందించి నీటిని విడుదల చేయించిన నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరికి, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి లకు పగిడ్యాల, జూపాడుబంగ్లా మండలం కేసీ కెనాల్ ఆయకట్టు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# మైనారిటీల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి





**-వివక్ష లేని సమాజ నిర్మాణమే ధ్యేయం**

**-రూ. 6090 కోట్లు బడ్జెట్ కేటాయింపు గర్వకారణం**

**-ఎక్కువసార్లు మైనారిటీ బడ్జెట్ ప్రవేశపెట్టడం గౌరవంగా భావిస్తున్నాను**

**-2026-2027 బడ్జెట్ చర్చలో మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రసంగం**

**-గత ప్రభుత్వంలో నిలిపివేయబడిన పనుల పునరుద్ధరణకు చర్యలు**

**-ఎమ్మెల్యేల వినతులను సీఎం దృష్టికి తీసుకువెళ్లి అదనపు నిధుల మంజూరుకు కృషి**

**అమరావతి, ఫిబ్రవరి 23. పల్లె వెలుగు:**

రాష్ట్రంలోని మైనారిటీల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీ సమావేశంలో 2026-2027 బడ్జెట్ పై జరిగిన చర్చలో మంత్రి ఫరూక్ మాట్లాడారు. భిన్నత్వంలో ఏకత్వం మన బలం- సౌభ్రాతృత్వం, సమానత్వం, వివక్ష లేని సమాజ నిర్మాణమే మనందరి, మన నాయకుడు చంద్రబాబు ధ్యేయంగా కూటమి ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నదని ఆయన అన్నారు. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో మైనారిటీల సంక్షేమానికి రూ. 5434 కోట్లు కేటాయిస్తే, ఇందుకు అదనంగా రూ. 656 కోట్లు జత చేసి, మొత్తం రూ. 6090 కోట్లు భారీ మొత్తంతో 2026-2027 బడ్జెట్లో మైనారిటీలకు కేటాయించడం జరిగిందని అన్నారు. మైనారిటీ సబ్ ప్లాన్ ద్వారా రూ. 3133 కోట్లు, సంక్షేమ విభాగం ద్వారా రూ. 2957 కోట్లు ఖర్చు చేయనున్నామన్నారు. ఎన్టీఆర్ భరోసా కింద రూ. 1617 కోట్లు, ప్రధానమంత్రి జన వికాస్ కార్యక్రమం కింద రూ. 300 కోట్లు, ముస్లిం మైనారిటీల స్వయం ఉపాధి ఆర్థిక భరోసా రాయతీ రుణాలకు రూ. 183.90 కోట్లు, క్రైస్తవ మైనారిటీల స్వయం ఉపాధి ఆర్థిక భరోసా కోసం రూ. 21.20 కోట్లు, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల వసతి గృహాల నిర్మాణం కోసం రూ. 20 కోట్లు కేటాయించామని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి హజ్ యాత్రకు వెళ్లే ప్రతి యాత్రికునికి రూ. లక్ష ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. గతంలో ఉర్దూ అకాడమీకి కేవలం రూ. లక్ష బడ్జెట్ మాత్రమే ఉండేదని, ఉర్దూ అకాడమీకి రూ. 7 కోట్లు కేటాయించామని, దీన్నిబట్టి మైనారిటీల సంక్షేమానికి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తున్నదో స్పష్టమవుతున్నదని అన్నారు. ఉర్దూ ఘర్ కం షాదిఖానాల కోసం రూ. 2.85 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. అయితే వీటి నిర్మాణాల కోసం బడ్జెట్ పెంచాలని ఎమ్మెల్యేల నుంచి డిమాండ్ వస్తున్న దృష్ట్యా విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిధులు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ఇమాములు, మౌజన్ లకు రూ. 90 కోట్లు గౌరవ వేతనాలు, క్రైస్తవుల సంక్షేమం కోసం రూ. 115.50కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. మైనారిటీల సంక్షేమ ఆధ్యులు ఎన్ టి ఆర్, చంద్రబాబు. రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం కోసం విప్లవాత్మకమైన పథకాలకు శ్రీకారం చుట్టిన ఘనత స్వర్గీయ ఎన్.టి.రామారావు దేనని, అప్పటినుండి ఇప్పటివరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో మైనారిటీ సంక్షేమ పథకాలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయని, భారీగా బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నాయని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సభలో వెల్లడించారు. బడ్జెట్ కేటాయింపులపై చాలా ఏళ్ల తర్వాత డిమాండ్ల పైన సభలో చర్చ జరగడం శుభ పరిణామంగా అభివర్ణించారు. నిలిపివేయబడిన పనుల పునరుద్ధరణకు చర్యలు 2018-2019 లో తాను మైనారిటీ మంత్రిగా ఉన్న సమయంలో రూ. 600 కోట్ల అంచనాలతో మసీదుల మరమ్మత్తులు, చర్చిల మరమ్మత్తులు, షాదిఖానాల నిర్మాణం కోసం చంద్రబాబు నిధులు మంజూరు చేయడం జరిగిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆ పనులన్నింటినీ పూర్తిగా నిలిపివేయడం జరిగిందన్నారు. రూ. 20 కోట్లతో గుంటూరులో నిర్మించతలపెట్టిన క్రిస్టియన్ భవన్, కడపలో హజ్ హౌస్ నిర్మాణాలను కూడా గత ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. వీటన్నింటినీ మళ్ళీ పునరుద్ధరించాలని ఎమ్మెల్యేలంతా అడుగుతున్నారని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఎక్కువసార్లు మైనారిటీ బడ్జెట్ ప్రవేశపెట్టడం గౌరవంగా భావిస్తున్నా.. మంత్రి ఫరూక్ లిరాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి అత్యధిక మొత్తంలో బడ్జెట్ కేటాయింపు జరగడం మైనారిటీగా ఎంతో గర్వపడుతున్నానని మంత్రి ఫరూక్ అన్నారు. ముఖ్యంగా ఎక్కువసార్లు మైనారిటీ బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం తనకు దక్కిందని, ఇది తెలుగుదేశం పార్టీ తనకు ఇచ్చిన గౌరవం,ప్రసాదంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఆ సమయంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు జోక్యం చేసుకుని నీపైన బాధ్యత పెరిగిందనగా.. ముఖ్యమంత్రి ఇచ్చిన బాధ్యత తీరిందని, మన పట్ల ముఖ్యమంత్రికి ఉన్న ప్రేమ,ఆప్యాయత నిదర్శనమన్నారు. రూ. 2957 కోట్లతో ప్రతిపాదించిన 2026-2027 ఆర్థిక సంవత్సరపు మైనారిటీ బడ్జెట్ ను ఆమోదించాలని మంత్రిఫరూక్ సభాముఖంగా కోరారు.

# సీనియర్ పాత్రికేయుడు ఎస్. జేమ్స్ అకాల మరణం

## -జర్నలిస్టు లోకానికి తీరని లోటు

**జేమ్స్ పార్థివదేహానికి 'యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం' ఘన నివాళి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**





కర్నూలు నగరానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు, నిత్యభాను మరియు స్వచ్ఛ ప్రభ పత్రికల ఎడిటర్ ఎస్. జేమ్స్ (45) సోమవారం అకాల మరణం చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, నగరంలోని అమీలియో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్త విన్న వెంటనే ఉమ్మడి కర్నూలు జిల్లా జర్నలిస్టు లోకం దిగ్భ్రాంతికి గురైంది. ఘనంగా నివాళులర్పించిన ఖజీఖీ బృందం: యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు గిలిగిత్త విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఫోరం ప్రతినిధులు జేమ్స్ స్వగృహానికి చేరుకుని, ఆయన పార్థివదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నంద్యాల జిల్లా ఆత్మకూరుకు చెందిన సంజీవ రాజు, సరోజమ్మ దంపతుల కుమారుడైన జేమ్స్, ఫోటో మరియు వీడియో జర్నలిస్టుగా కెరీర్ ప్రారంభించి, సొంతంగా పత్రికలను స్థాపించి ఎందరో యువతను జర్నలిస్టులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం: "జేమ్స్ కేవలం పాత్రికేయుడు మాత్రమే కాదు, జర్నలిస్టుల సంక్షేమం కోసం పరితపించే వ్యక్తి. కల్లూరు మండలంలోని జర్నలిస్టుల పిల్లల విద్యారాయితీ కోసం, అలాగే పాత్రికేయుల ఇళ్ల స్థలాల సాధన కోసం ఆయన నిరంతరం కృషి చేశారు. పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఆయన పాత్ర మరవలేనిది" అని నాయకులు స్మరించుకున్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి: మృతుడు జేమ్స్‌కు భార్య జ్యోతి, కుమారుడు మను విశ్వాస్ రాజ్, కుమార్తె అక్షయ ఉన్నారు. జేమ్స్ ఆశయాల సాధనకు ఫోరం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ నివాళులర్పించిన వారిలో ఖజీఖీ జిల్లా కమిటీ నాయకులు వరప్రసాద్, మెట్రో మధు, వి. విజయ్ కుమార్, సంధ్యా ప్రసాద్, వై. వెంకటేశ్వర రెడ్డి, మధుసూదన్, మల్లికార్జున, లక్ష్మినారాయణ, సాక్షి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై టార్గెట్ చేసి చంపుతున్న అగ్ర కులస్తు లను శిక్షించాలి


**కాశినాయనఫిబ్రవరి23.( పల్లె వెలుగు)**




కడప జిల్లా కాశి నాయనమండలం గంగనపల్లి హరిజనవాడ చెందిన కందుల దిలీప్ అనే వ్యక్తిపై అనుమానంతో అదే మండలంలో ఉన్నటువంటి ఒక యువతికి సంబంధించిన పార్సెల్ ని డెలివరీ చేయడానికి నాయన పల్లి వెళ్ళిన అతనిపైకొంతమంది గుర్తుతెలియనివ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పంటించారు. సమాచారం అందంగానే పోరుమామిళ్లప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది.ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం రిమ్స్ కు తరలించగా అతనికి ప్రాణాపాయ స్థితిలో ఉండగా మెరుగైన వైద్యం కోసం తిరుపతి స్విమ్స్ హాస్పిటల్ కి తరలించారు. బాధిత తల్లిదండ్రులు కుటుంబీకుల నుంచి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మొన్న బ్రహ్మంగారిమఠంలో జరిగినటువంటి జంట హత్యలు మరువకముందే ఈరోజు కాశి నాయనమండలంలో గంగనపల్లి కు చెందిన దిలీప్ కు నాయనపల్లికి చెందినటువంటి ఒక యువతికి డెలివరీ చేయాల్సిన పార్సల్ విషయంలో అనుమానంతో పెట్రోల్ పోసి నిప్పంటించిన విషయం చాలా బాధాకరమని పోరుమామిళ్ల మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు వీరపోగు రాజేష్ తెలిపారు. ఇంతవరకు దళితులపై జరిగిన హత్యలను ఖండిస్తూ కేసు నీరుగాడ్చే ప్రయత్నం చేయకుండా నిజ నిజాలను బయటపెట్టి దోషులను కఠినంగా శిక్షించాలని అదేవిధంగా ఈరోజు జరిగినటువంటి యువకుడు పై పెట్రోల్ పోసినటువంటి నిందితులను కూడా వెంటనే పట్టుకుని అరెస్టు చేసి వారికి చట్టపరమైనటువంటి వారి మీద చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ తరపున డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో భాగంగా పోరుమామిళ్ల మండల ఉపాధ్యక్షులు వీర పోగు.రాహుల్, వీరిబాలుడు. తిరువీధి విష్ణు మరియు కడప జిల్లా కో కన్వీనర్ నారిపోగు మనోజ్ గారు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలి







**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 22 అర్జీలు**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

ప్రతి అధికారి ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పీజీఆర్‌యస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ విభాగాలకు సంబంధించి 22 అర్జీలు రాగా, వాటిని చట్టపరిధిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్జీదారులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఎస్‌ఈ రమణమూర్తి, కార్యదర్శి నాగరాజు, ఎంఈ మనోహర్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, టిడ్కో అధికారి పెంచలయ్య, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రత









**కర్నూలు ఎస్పీ ఆదేశాలతో భద్రతను పర్యవేక్షించిన పోలీసు అధికారులు**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు జిల్లా వ్యాప్తంగా సోమవారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు.ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసు అధికారులు పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీటీవీ కెమెరాల పనితీరును పర్యవేక్షిస్తూ నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు.(ట్రాఫిక్ అంతరాయం లేకుండా , పరీక్షలు నిర్వహించే ప్రాంగణాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, కాపీయింగ్ (ఖ్రశ్రీజూతీఖ్వ్ఙఎవ) కు ఆస్కారం లేకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.

# పోరుమామిళ్లలో ఆరోపణల కలకలం

**"మాపై చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యాలు" పచ్చా అంకమ్మలి**



**పోరుమామిళ్ల ఫిబ్రవరి 23( పల్లె వెలుగు )**



పోరుమామిళ్ల పట్టణంలో కుంటను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేశారంటూ రణి చాపాటి లక్ష్మీనారాయణరెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని పచ్చా అంకమ్మ (భర్త: చిన్న వెంగయ్య) కుటుంబ సభ్యులు స్పష్టం చేశారు. ఈ ఆరోపణలను రుజువు చేస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని వారు సవాల్ విసిరారు. ఇటీవల తనపై వచ్చిన ఆరోపణలను తప్పించుకోవడానికి, తన భూములకు ఆధారాలు చూపించలేక తమపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, బెదిరింపులు సృష్టిస్తున్నాడని వారు ఆరోపించారు. అక్రమంగా నిర్మించిన స్విమ్మింగ్ పూల్‌లో నిర్మించారు అలాగే నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వాన్ని మోసగిస్తూ ప్రభుత్వ పెన్షన్ కూడా పొందుతున్నాడని ఆరోపించారు. సుమారు 50 ఎకరాల వరకు బినామీ పేర్లతో భూములు రిజిస్ట్రేషన్ చేయించుకుని తన తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నాడని పేర్కొన్నారు. ఈ విషయాలపై అధికారులు, మీడియా దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# రంగసముద్రంలో కోట్ల రూపాయల భూదందా కఠిన చర్యలు తీసుకోవాలి

**పోరుమామిళ్ల ఫిబ్రవరి 23 ( పల్లె వెలుగు)**



**చాపాటి లక్ష్మీనారాయణరెడ్డి**

కడప జిల్లా పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 1261/2 కొండ పోరంబోకు డి కె టి భూమిలో వెంగమాంబ విద్యాలయం అక్రమంగా నిర్మాణాలు చేపట్టినట్లు వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి ఆరోపించారు. రంగసముద్రం గ్రామ పంచాయతీ పరిధిలో ఆర్ఎస్ఆర్ ప్రకారం సర్వే నెంబర్ 1015లో సర్వే నెంబర్ 445కు సంబంధించిన 89 సెంట్లు కొండగా నమోదై ఉందని తెలిపారు. అయితే కొందరు స్వార్థపరులు ఈ భూములను ఆక్రమించి రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. గ్రామ రెవెన్యూ రికార్డుల ప్రకారం 1250 వరకు మాత్రమే సర్వే నెంబర్లు ఉండగా, 1251 నుంచి 1015 సర్వే నెంబర్ల మధ్య 445.89 సెంట్ల భూమి సబ్ డివిజన్లుగా చూపబడుతున్నట్లు తెలిపారు. ఇందులో సర్వే నెంబర్ 1261/2లో పచ్చా అంకమ్మ భర్త చిన్న వెంగయ్య పేరిట ఖాతా నెంబర్ 480లో 4.24 సెంట్లకు డి కె టి పట్టా ఇచ్చినట్లు కంప్యూటర్ అడంగల్ చూపుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం నిరుపేదలకు వ్యవసాయం చేసుకునేందుకు జీవనోపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఙఖు పట్టాలు మంజూరు చేస్తుందని, కానీ ఆ భూమిలో వెంగమాంబ విద్యాలయం స్థాపించి దాదాపు 20కి పైగా భారీ భవనాలు నిర్మించి, వాటిని బయటి వ్యక్తులకు విక్రయిస్తూ కోట్లాది రూపాయలు సంపాదించారని ఆరోపించారు. రియల్ ఎస్టేట్ రూపంలో ప్లాట్లు విక్రయించి సుమారు 100 కోట్ల రూపాయలకు పైగా అక్రమ లాభాలు పొందినట్లు తెలిపారు. వెంగమాంబ పేరుతో విద్యాసంస్థలు ఏర్పాటు చేసి అక్రమంగా విద్యా వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి, తాసిల్దారు, విద్యాశాఖ అధికారుల దృష్టికి ఈ విషయం వెళ్లకపోవడంతో అక్రమాలు మితిమీరాయని అన్నారు. కొండ పోరంబోకు డి కే టి భూమిలో 'వెంగమాంబ నగర్' అనే పేరుతో కాలనీనే నిర్మించారని పేర్కొన్నారు. ఇలాంటి భూమిలో వెంగమాంబ విద్యాలయానికి కడప జిల్లా విద్యాశాఖ అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో విద్యాలయం వద్ద ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది అని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సర్వే నెంబర్ 1261లోని డి కె టి భూమిలో అక్రమంగా నిర్మించిన విద్యాలయ భవనాలు, ఇళ్లను కూలగొట్టి, ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రభుత్వ అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమ నిర్మాణాలు చేసిన ప్రతి ఒక్కరిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే సంవత్సరాలుగా ఈ డీకేటి భూమిలో విద్యాసంస్థ నడిచినప్పటికీ చర్యలు తీసుకోని జిల్లా, మండల విద్యాశాఖ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జిఐయస్ వివరాలతో అనధికార నిర్మాణాలపై తనిఖీలు

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**క్రమబద్ధీకరించుకున్న లేఔట్లలో మౌలిక సదుపాయాలు**



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగరంలో బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బిపిఎస్) ద్వారా క్రమబద్ధీకరించుకోని అనధికార నిర్మాణాలను భౌగోళిక సమాచార వ్యవస్థ (జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ – జిఐయస్) వివరాల ఆధారంగా అకస్మిక తనిఖీలు నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా పట్టణ ప్రణాళిక అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులతో ఎల్ఆర్ఎస్, బిపిఎస్ పథకాల అమలు పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. జిఐయస్ వివరాల ఆధారంగా ప్రతి సచివాలయ పరిధిలో అనధికార నిర్మాణాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు తమ పరిధిలో కనీసం 20 అక్రమ భవనాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అక్రమ నిర్మాణాలపై నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని సూచించారు. అదేవిధంగా తాను కూడా అకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తానని తెలిపారు. అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించుకున్న ప్లాట్లలో తాగునీరు, వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలని సూచించారు.

## తహశీల్దార్ కార్యాలయం ముందు బిజెపి నాయకుల నిరసన



**కేసముద్రం, ఫిబ్రవరి 23**

బిజెపి నాయకుల అక్రమ అరెస్ట్ లకు నిరసనగా సోమవారం కేసముద్రం తహశీల్దార్ కార్యాలయం ముందు బిజెపి నాయకులు మూతికి నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు వల్లబు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాన్సువాడలో ఓ హిందూ మహిళపై మతోన్మాదులు అత్యాచారయత్నానికి పాల్పడిన సంఘటనకు నిరసనగా బంద్ కి పిలుపునిచ్చిన బిజెపి-హిందూ సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పిరికి దుశ్చర్యను, సంతుష్టీకరణ రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వారిని వెంటనే విడుదల చేసి, అసలైన నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార అహంకారానికి, ప్రభుత్వ బెదిరింపులకు భారతీయ జనతా పార్టీ భయపడే ప్రసక్తే లేదని, అక్రమ అరెస్టులు, పోలీసుల నిర్బంధాలు కాషాయ ప్రభంజనాన్ని ఆపలేవు, తెలంగాణ సమాజం కోసం, ప్రజల హక్కుల కోసం బిజెపి నాయకులు, కార్యకర్తలు చేస్తున్న అలుపెరగని పోరాటం ఇదేనని, ధర్మం గెలిచే వరకు పోరు ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి, కేసముద్రం మున్సిపాలిటీ కన్వీనర్ నాగేశ్వరా చారి, వెలిశాల సవీన్, సింగంశెట్టి మధుకర్, లంకలపల్లి శ్రీనివాస్, అనిల్, మంచు లక్ష్మీనారాయణ, బానోత్ సంపత్, చక్రధర్, రమేష్, వీరభద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## కిలో టమోటా రూ.12 -రైతులు నష్టాల్లోనే



**మదనపల్లె అర్బన్ :**

మదనపల్లె టమోటా రైతులు నష్టాల్లోనే కొనసాగుతున్నారు. సోమవారం మదనపల్లె మార్కెట్‌కు 60 మెట్రిక్ టన్నులు టమోటాలు రాగా కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ఆసక్తి కనబర్చలేదు. మొదటి రకం టమోటా పది కిలోలు గరిష్ట రూ.140 పలుకగా, కనిష్ట ధర పది కిలోలు రూ.120 పలికింది. రెండో రకం టమోటా పది కిలోలు గరిష్ట రూ.110 పలుకగా, కనిష్ట ధర రూ.90 పలికింది. మూడు నెలలుగా టమోటా ధరలు పెరగకపోవడంతో గిట్టుబాటు ధర కూడా దక్కడం లేదని రైతులు వాపోతున్నారు.

# ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

**జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్, ఫిబ్రవరి 23**

:ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే వినతులను ప్రాధాన్యత క్రమంలో స్వీకరించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అన్ని విభాగాల అధికారులతో కలిసి కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని బాధితుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా భూమి రికార్డుల సవరణ, వారసత్వ మ్యుటేషన్లకు సంబంధించిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరగా పరిష్కరించాలన్నారు. సామాజిక పింఛన్లు, రేషన్ కార్డులు, ఇతర ప్రభుత్వ పథకాల కోసం వచ్చిన అర్జీలను నిబంధనల ప్రకారం పరిశీలించాలన్నారు. మురుగునీటి కాలువలు, త్రాగునీరు, విద్యుత్ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన పూజారి సుశీల తనకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లుకు సంబంధించిన స్లాబ్ పూర్తి చేసి వేరిఫికేషన్ పూర్తయి సాంక్షన్ కాని డబ్బులను వెంటనే ఇప్పించగలరని కోరారు. ఇనుగుర్తి మండలం మీట్యాతండకు చెందిన రైతులు తాము గత 30 సంవత్సరాల నుండి వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నామని అట్టి ఆర్.ఓ.ఎఫ్.ఆర్ భూములకు పట్టాలను మంజూరు చేసి ఇవ్వాలని కోరారు. పట్టణంలోని బేతోల్ గ్రామానికి చెందిన గ్రామస్తులు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు చెందిన భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించి వేరొకరికి అమ్మారని అట్టి స్థలాన్ని విచారణ చేసి సమస్యని పరిష్కరించాలని అన్నారు. సోమవారం ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 131 దరఖాస్తుల పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్.పి సీఈఓ పురుషోత్తం, ముఖ్య ప్రణాళిక అధికారి



శ్రీనివాసరావు, డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, డి.ఎం.ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ, మైనారిటీ డెవలప్మెంట్ అధికారులు శ్రీనివాసరావు, డి.పి.ఓ హరిప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి రాథోడ్, జిల్లా వ్యవసాయ అధికారి సరిత, జిల్లా సంక్షేమ అధికారి సబిత, డి.ఎం.సివిల్ సప్లై అధికారి కృష్ణవేణి, జిల్లా ఉపాధి అధికారి రజిత, ఎల్.డి.యం యాదగిరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపరింటెండెంట్ మదన్ మోహన్, భూభారతి కోఆర్డినేటర్ సురేష్, మండలాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

**వివిధ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం.**

**రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.**

**మహబూబాబాద్, ఫిబ్రవరి 23**

అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో వివిధ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం మహబూబాబాద్ పట్టణంలో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని ఇల్లందు రోడ్డులోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ క్యాస్ట్, షెడ్యూల్ ట్రైబల్, అన్ని వర్గాల పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా వివిధ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ, వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న ఏకైక రాష్ట్రం ఇందిరమ్మ రాజ్యమన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన నిధులను వారికి కేటాయిస్తూ వారి కాలనీ యువత యువకుల విద్య



అభివృద్ధి కోసం అంబేద్కర్ ఓవర్సీస్ పథకం ప్రవేశపెట్టి ఉన్నత చదువుల కోసం విదేశాలకు పంపడం జరుగుతుందని, ఆర్థికపరంగా ఎదగడానికి చిన్న, మధ్యతరహా పరిశ్రమలు స్థాపించి ఉపాధి కల్పించడం జరుగుతుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన వారికి న్యాయం జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ పయనించి, విద్య, ఆర్థిక, సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరారు. అంతకుముందు జిల్లాకు చేరుకున్న చైర్మన్ కి మహబూబాబాద్



రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ అధికారులు శ్రీనివాసరావు, దేశీ రామ్ నాయక్ తదితరులు స్వాగతం పలికారు. పట్టణంలోని 17వ డివిజన్, ఇల్లందు రోడ్డు ఎస్సీ కాలనీ సందర్శించి వారికి ప్రభుత్వ పరంగా అందించిన గృహాలను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇండ్లు, అంతర్గత రోడ్లు, కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ రాజేశ్వర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు





**జిల్లాలో (8157) మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు.**

**మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు పరీక్షల నిర్వహణ.**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**

**మహబూబాబాద్, ఫిబ్రవరి 23**

సోమవారం మహబూబాబాద్ ఐడిఓసి కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ 10వ తరగతి పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, వైద్య, సమాచార, పంచాయతి రాజ్, రవాణా, విద్యుత్తు, ఆర్టీసీ, ట్రెజరి, పోస్టల్, మున్సిపల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 2026లో పరీక్షల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వ పరీక్షల నియంత్రణాధికారి, హైదరాబాద్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలు 2026 మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు ఉదయం 9.30 నుండి 12.30 గంటల వరకు జరుగనున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్షల నిర్వహణలో ఎటువంటి అంతరాయం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు అవసరమైన భద్రతా చర్యలు, రవాణా సౌకర్యాలు, వైద్య సదుపాయాలు, విద్యుత్ సరఫరా, ప్రశ్నాపత్రాల రవాణా, భద్రత తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలీస్ బందోబస్తు మధ్య ప్రశ్న, జవాబు పత్రాలు తరలించాలని సూచించారు. జిల్లాలో 45 కేంద్రాల్లో (8157) మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నట్లు తెలిపారు. పర్యవేక్షణకు ఫ్లైయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలు మూసి వేయాలని,144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో అత్యవసర సేవలకు వైద్య కేంద్రాలు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని, అలాగే 108 వాహనాలు, ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వార్డులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి అనువుగా అదనపు బస్సులు నడపాలని తెలిపారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని పంచాయతి, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు క్రిష్ణవేణి, గణేష్, డీఈవో రాజేశ్వర్, డీఎస్పీ తిరుపతిరావు, మున్సిపల్ కమిషనర్లు, విద్యుత్, ఆర్టీసీ, పోస్టల్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు దేశాయి గురు రాజ్







**నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 23**

బిజెపి రాష్ట్ర అద్యక్షులు పివిఎన్ ఓబిసి మోర్చా అద్యక్షులు గొపి శ్రీనివాస్ మరియు జిల్లా అద్యక్షులు అక్కమతోట రామకృష్ణ ఆదేశాల మేరకు జనతా వారధి జిల్లా కన్వినర్ ఉసేనప్ప యాదవ్ , కో కన్వినర్ మరియు బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్ , మద్దిలేటి యాదవ్ , బిజెపి జిల్లా ప్రదాన కార్యదర్శి మాలతి జిల్లా కలెక్టరు కి ప్రజలసమస్యల పరిష్కారానికై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 200 దాకా హిందు దేవాలయాలు మరియు విగ్రహాలను ద్వశీసం చేసిన దుర్మార్గులమీద ఇంతవరకు చట్టపరంగా ఎటువంటి చర్యలు తీసుకొలేదు ఇలాంటి దుర్మార్గుల మీద సమగ్రవిచారణ చేసి తగిన శిక్ష పడేలా చెయ్యాలని కలెక్టరు ని కోరారు. భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న జనతా వారిధి కార్యక్రమంలో భాగంగా మేము ప్రజల వద్దకు వెళుతున్నప్పుడు వారి నుంచి వస్తున్న విన్నపం మా హిందూ ఆలయం ధ్వంసం విగ్రహం ధ్వంసం దగ్ధం పై చర్యలు తీసుకోవాలని ఇది కచ్చితంగా కుట్రపూరితంగా అప్పటి పాలకుల ప్రోత్సాహంతో చేశారని వారందరిపై చర్యలు తీసుకొని నేరస్తులు ఎవరో తెలియజేసి ప్రజాస్వామ్యానికి నమ్మకం కలిగించాలి అని అన్నారు. అలాగే జిల్లలో కూడా ముక్యంగా రైతుల సమస్యలు చాలా ఉన్నయి కాబట్టి రైతులు ప్రతి సోమవారం జిల్లా కార్యాలయాలకు వచ్చి జి ఆర్ ఎస్ లో వినతిపత్రాలు ఇస్తున్నారు కాబట్టి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డా,, సంజీవరెడ్డి గారి కుమారుని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రకాష్ డైరక్టర్ & మోటివేషన్ స్పీకర్





**మన పల్లెవెలుగు / నారాయణఖేడ్**

నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి గారి కుమారుని వివాహ వేడుకలో రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ మరియు స్టడీ హాల్ డైరెక్టర్ మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు.ఇట్టి కార్యక్రమంలో చాప్ట ఖదీం గ్రామ సర్పంచ్ సునితమ్మ కుమారుడు రవికిరణ్ , వైద్యనాథ్ పోలీస్ , కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి , జైరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 122 ఫిర్యాదులు.**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ. కర్నూలు కొత్తపేటలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కర్నూలు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 122 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...1) కర్నూలు , వి ఆర్ కాలనీ కి చెందిన మద్దూరి రవితేజ గిఫ్ట్ షాపు నడుపుతూ తన పిల్లలకు బాగా లేదని హాస్పిటల్ లో అత్యవసర ఖర్చులు ఉన్నాయని అబద్ధాలు చెబుతూ, ఫైనాన్స్ పేరుతో మహిళల నుండి లక్షలలో డబ్బులు తీసుకొని నమ్మించి , శ్రీరామ్ ఫైనాన్స్ లో ష్యూరిటి తీసుకొని మోసగించాడని, బాధితులకు లీగల్ నోటీసులు వచ్చాయని, పరారీలో ఉన్నాడని కర్నూలు వెంకటరమణ కాలనీ కి చెందిన మహిళలు ఫిర్యాదు చేశారు. 2) గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో స్టాఫ్ నర్స్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి పేరుమాళ్ళ శ్రీనివాసులు రూ. 2 లక్షల 80 వేలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు , విష్ణు టౌన్ షిప్ కు చెందిన శాంతకుమారి ఫిర్యాదు చేశారు 3) ఎలక్ట్రిసిటి డిపార్ట్ మెంట్ లో బిల్ కలెక్టర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి భాను ప్రతాప్ రెడ్డి రూ. 3 లక్షల 50 వేలు తీసుకొని మోసం చేశాడని చర్యలు తీసుకోవాలని నన్నూరు రాగమయూరి కి చెందిన ప్రసన్న కుమార్ రెడ్డి ఫిర్యాదు చేశారు. 4) ఎమ్మిగనూరు బంగారు షాపులో కుదువ పెట్టిన వెండి ని ఇవ్వడం లేదని వారి పై చర్యలు తీసుకోవాలని పత్తికొండ పట్టణం కు చెందిన షేక్షావలి ఫిర్యాదు చేశారు. 5) రెవిన్యూ డిపార్ట్ మెంట్ లో క్లర్క్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి దీప్తి కిరణ్ రూ. 3 లక్షలు తీసుకొని మోసం చేశాడని చర్యలు తీసుకోవాలని న్యాయం చేయాలని కర్నూలు, బి.క్యాంపు కు చెందిన హైమావతి ఫిర్యాదు చేశారు. 6) కోడుమూరులో మా ఇంటి ముందు ఉన్న రస్తాను ఆక్రమించి రాక పోకలకు అడ్డంగా నిర్మాణాలు చేసి ఇబ్బందులు కలిగిస్తున్నారని వారి పై చర్యలు తీసుకోవాలని కోడుమూరు రాజ వీధి కి చెందిన లావణ్య ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , సిఐలు రామక్రిష్ణ , విజయలక్ష్మి, మస్తాన్ వలి పాల్గొన్నారు.

# తెలంగాణలో చిరుజల్లులు వేడి నుంచి ఉపశమనం

**-హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం**

**-నైరుతి బంగాళాఖాత ద్రోణి ప్రభావం**


**-మరికొన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాల సూచన**




**మన పల్లెవెలుగు /**

ఎండలు ముదురుతున్న వేళ హైదరాబాద్ సహా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో చిరుజల్లులు కురిశాయి. మధ్యాహ్నం వరకు మండిన ఎండ తర్వాత ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై చల్లని వాతావరణం నెలకొంది. హైదరాబాద్‌లో ఖైరతాబాద్, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, కాచిగూడ, కొండాపూర్, ఎల్బీనగర్, కూకట్‌పల్లి, ఉప్పల్, మాసాబ్ ట్యాంకు తదితర ప్రాంతాల్లో వర్షం పడింది. వర్షంతో ఉక్కపోత తగ్గి ప్రజలకు ఉపశమనం లభించింది. కరీంనగర్ ప్రాంతంలోనూ ఆకాశం మబ్బులతో కమ్ముకుని జల్లులు కురిశాయి. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావం వల్ల ఈ వర్షాలు కురుస్తున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. వాతావరణంలో ఆకస్మిక మార్పులు చోటుచేసుకున్నాయని అధికారులు తెలిపారు. నిజామాబాద్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించింది. యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, నిజామాబాద్, సిరిసిల్ల, జగిత్యాల, మెదక్, సిద్దిపేట, వికారాబాద్, కామారెడ్డి, మంచిర్యాల జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్న వైసీపీ నాయకులు మానుకోవాలి







**మండల టీడీపీ అధ్యక్షులు ఖాసీంవలి**

**నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 23**

ఏపీ శాసనమండలిలో తిరుమల లడ్డూ వ్యవహారంపై చర్చకు పట్టుబడుతూ వైకాపా సభ్యులు ప్రదర్శించిన తీరుపై నందవరం మండల టీడీపీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా నందవరం మండలం టీడీపీ అధ్యక్షులు ఖాసీంవలి పాత్రికేయులతో సమావేశంలో శాసన మండలిలో వైకాపా సభ్యులు బూట్లు, చెప్పులు ధరించి శ్రీవారి చిత్రపటాలను పట్టుకోవడం సిగ్గుచేటన్నారు.సభ వాయిదా పడ్డాక ఆ చిత్రపటాలను టేబుల్‌పైనే పడేసి వెళ్లడం అవమానకరం అన్నారు. వైసీపీ తీరు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని తెలిపారు. ఇలాగే కొనసాగితే ఏపీ ప్రజలు వైసీపీని అడ్రస్ లేకుండా చేస్తారని అన్నారు. మరోవైపు ప్రపంచ దిగ్గజం బిల్ గెట్స్ వస్తే సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్యమైన నాయకులను బిల్ గెట్స్ కి పరిచయం చేశారని, అదే వైసీపీ నాయకులు ప్రాముఖ్యత జగన్ దగ్గర ఎలా ఉందో మీరే చూడాలంటూ ప్ల కార్డులను ప్రదర్శించారు. జగన్ ఇంటి బయట వైసీపీ నాయకులు వేచి ఉండే సందర్భం ఫోటోను ప్రదర్శించారు. చంద్రబాబుకు జగన్ రెడ్డికి ఉన్న తేడా అదేనని అన్నారు. ప్రతి ఒక్కరికి విలువనిస్తూ రాజకీయాలు చేయడం తెలుగుదేశం పార్టీ నైజమని, విలువలు లేని రాజకీయాలు చేయడం వైసీపీకి అలవాటని ఎద్దేవా చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ అధికారిక మైటీడీపీ యాప్ గురించి మండల, గ్రామ నాయకులకు అవగాహన కల్పించడం జరిగింది. మై టీడీపీ యాప్ ద్వారా పార్టీ కార్యక్రమాలను అప్ లోడ్ చేయడంతో పాటు, ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన విషయాలను



ఎప్పటిప్పుడు తెలుసుకోవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ యాప్ ను ఇన్ స్టాల్ చేసుకుని, వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నందవరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, అన్ని గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పాల్గొన్నారు.

# కల్తీపాలతో భయం..భయం

**నాలుగుకు పెరిగిన మృతుల సంఖ్య**

**చికిత్స పొందుతున్న 11 మంది బాధితులు**

**పాలు, నీటి శ్యాంపిల్స్ సేకరణ**

**రాజమహేంద్రవరం ప్రతినిధి :**



కల్తీ పాల వ్యవహారంలో మృతుల సంఖ్య పెరుగుతుండటంతో రాజమహేంద్రవరం, పరిసర ప్రాంతాల్లో భయానక వాతావరణం నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే కలకలం రేపిన ఈ అంశంలో మృతుల సంఖ్య నాలుగుకు చేరింది. ఆదివారం నాడు చౌడేశ్వర్‌నగర్‌కు చెందిన తాడి కృష్ణవేణి (76), తాడి.రమణి (58) మరణించగా, సోమవారం ఎన్.శేషగిరిరావు (72), రాధాకృష్ణమూర్తి (74) మృతి చెందారు. నాలుగు రోజుల క్రితం కల్తీ పాల వ్యవహారం తొలుత వెలుగులోకి వచ్చింది. అప్పుడు రాజమండ్రిలోని నగర శివారు లాలాచెరువు, చౌడేశ్వర నగర్‌కు చెందిన కాలనీ వాసులు పలువురు అస్వస్థతకు గురయ్యారు.

# తెలంగాణలో వడగళ్ల వాన బీభత్సం







**పంటలకు తీవ్ర నష్టం..**

**హైదరాబాద్, ఫిబ్రవరి 23:**

తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ రోజు(సోమవారం) అకస్మాత్తుగా భారీ వర్షాలు కురిశాయి. వాతావరణం ఒక్కసారిగా మారిపోయి..వడగళ్లు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సిద్దిపేట జిల్లా, నిర్మల్ జిల్లాల్లో వడగళ్ల వర్షం బీభత్సం సృష్టించింది. ఈ వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లగా, విద్యుత్ సరఫరాకి కూడా అంతరాయం కలిగింది. కాళేశ్వరంలో వడగళ్ల వాన బీభత్సం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాంతంలో వడగళ్ల వాన తీవ్రంగా కురిసింది. భారీ గాలులు, వడగళ్ల కారణంగా పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. విద్యుత్ వైర్లు తెగిపడటంతో స్థానికంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ వడగళ్ల వాన కారణంగా ముఖ్యంగా మిర్చి, పత్తి, ఇతర వాణిజ్య పంటలకు భారీ నష్టం వాటిల్లింది. ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన రైతులు ఒక్కసారిగా నష్టపోవడంతో ఆందోళన చెందుతున్నారు. సిద్దిపేట జిల్లాలో..&సిద్దిపేట జిల్లాలోని చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూల్మిట్ట మండలాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. గాలుల తీవ్రతకు చెట్లు విరిగిపడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. అలాగే సిద్దిపేట, దుబ్బాక పట్టణాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షపు నీటితో పలు రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిర్మల్ జిల్లాలో..నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో కూడా ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. వర్షంతో కొన్ని ప్రాంతాల్లో చెట్లు విరిగిపడటం, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడం వంటి సమస్యలు తలెత్తాయి. ఒక్కసారిగా మారిన వాతావరణం..ఈ వర్షాలతో తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఇప్పుడిప్పుడే ఎండ తీవ్రత పెరుగుతండగా.. ఒక్కసారిగా వడగళ్ల వాన, ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో ప్రజలకు ఉపశమనం లభించింది. అయితే రైతులకు మాత్రం తీవ్ర నష్టం కలిగింది. రైతులకు భారీ నష్టం..వడగళ్ల వాన కారణంగా ముఖ్యంగా మిర్చి, పత్తి, కూరగాయల పంటలు, ఇతర వాణిజ్య పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వడగళ్ల వర్షంతో పంటలు నేలకూలిపోయాయి. అలాగే మరోవైపు ఈదురుగాలుల కారణంగా పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. విద్యుత్ వైర్లు తెగిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అధికారులు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నారు. అధికారుల అప్రమత్తత.. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమయ్యారు. నష్టాలను అంచనా వేయడానికి సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపడుతున్నారు. రైతులకు నష్టం జరిగిన ప్రాంతాల్లో నివేదికలు సేకరిస్తున్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదుల స్వీకరణ

**-జిల్లా ఎస్పీ నితిక పంత్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**-బాధితులకు సత్వర న్యాయం చేయాలని ఆదేశం**

**-ప్రతి సోమవారం ప్రజావాణిని వినియోగించుకోవాలని పిలుపు**



**పల్లె వెలుగు ఫిబ్రవరి 23**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను ఓపికగా విన్న ఆమె, సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా పరిగణించాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. కేసుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా వ్యవహరించాల్సిందిగా స్పష్టం చేశారు. చట్టపరమైన విధానంలో పారదర్శకంగా వ్యవహరించి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని బాధితులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ నితిక పంత్ పిలుపునిచ్చారు. ఎలాంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. పోలీసు శాఖ ప్రజల రక్షణ, భద్రతకే కట్టుబడి ఉందని, సమస్యల పరిష్కారంలో మరింత బాధ్యతగా పనిచేస్తామని ఎస్పీ తెలిపారు. ప్రజల సహకారంతో శాంతి భద్రతలను పరిరక్షించగలమని ఆమె పేర్కొన్నారు.?

## సాంకేతిక విద్య ద్వారా ఉద్యోగ అవకాశాలు



సాంకేతిక విద్య ద్వారా ఉద్యోగ అవకాశాల కల్పన సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ హైదరాబాద్ ఆదేశానుసారం సూర్యాపేట జిల్లా పాలిసెట్ - 2026 కన్వీనర్ , ప్రభుత్వ సాంకేతిక మహిళ విద్యా కళాశాల సూర్యాపేట ప్రిన్సిపల్ సుజాత ఆదేశానుసారం కళాశాల సిబ్బంది పాలిసెట్ యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ ఉద్యోగ అవకాశాల కల్పన గురించి విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తూ సూర్యాపేట జిల్లాలో గల 23 మండలాల పరిధిలోని ప్రభుత్వ, కస్తూరిబా గాంధీ, గురుకుల , మోడల్ స్కూల్లలోని విద్యార్థిని విద్యార్థులకు పాలిసెట్ విద్యా, ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. సూర్యాపేట కళాశాల యందు ఉచిత పాలిసెట్ కోచింగ్ సదుపాయం కలదు,కళాశాల యందు నాలుగు బ్రాంచ్ లు కలవని కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్ , ల్యాండ్ స్కేప్ డిజైనింగ్ కోర్సులు కలవని పాలీసెట్ ఎంట్రన్స్ ద్వారా ప్రతి కోర్సు యందు 60 మంది విద్యార్థినులకు ఎలాంటి రుసుము లేకుండా పాలిసెట్ ఎంట్రన్స్ ద్వారా ఉచిత ప్రవేశం కలదు , హాస్టల్ సదుపాయం కలదు పాలిటెక్నిక్ విద్య ద్వారా బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాల్సిందిగా కళాశాల ప్రిన్సిపల్ సుజాత విద్యార్థులకు తెలియజేశారు.

## అరెస్టులకు భయపడం : వైపిపి

**అంబటికి ముద్రగడ, తమ్మినేని సీతారాం పరామర్శ**

**గుంటూరు జిల్లా ప్రతినిధి :**



మాజీ మంత్రి అంబటి రాంబాబును వైపిపి నాయకులు ముద్రగడ పద్మనాభం, మాజీ మంత్రి తమ్మినేని సీతారాం, మాజీమంత్రి మేరుగ నాగార్జున సోమవారం పరామర్శించారు. ముద్రగడ పద్మనాభం మాట్లాడుతూ 'రాంబాబు కుమార్తె ఫైర్ బ్రాండ్ మౌనికను పలకరించడానికి వచ్చాను. భవిష్యత్తులో మమతా బెనర్జీ స్థాయికి మౌనిక వెళ్లాలి. మాజీ మంత్రి ఇంటిపై దాడి బాధాకరం. రెండు సార్లు కాపుల సాయంతో చంద్రబాబు సిఎం అయ్యారు. చంద్రబాబు.. నన్ను నా కుటుంబాన్ని వేధించారు' అని అన్నారు. నియోజకవర్గ సమన్వయకర్తలు అంబటి మురళీకృష్ణ, వనమా బాల వజ్ర బాబు , షేక్ నూరి ఫాతిమా, రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజ్ నారాయణ పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో ఉప ముఖ్యమంత్రి ఫోటోపై చర్చ

**- రేవంత్ రెడ్డి ఫోటోతో పాటు భట్టి విక్రమార్క ఫోటో ప్రతిపాదన**

**- సుప్రీంకోర్టు వ్యాఖ్యల అనంతరం రాజకీయ చర్చ**

**- క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం సాధ్యమా?**

**పల్లె వెలుగు ఫిబ్రవరి 23**

తెలంగాణ ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫోటో కూడా ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటో ఏర్పాటు అంశంపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేస్తూ, డిప్యూటీ సీఎం ఫోటో ఉండటంలో తప్పేమీ లేదని వ్యాఖ్యానించిన నేపథ్యంలో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో రాష్ట్రాల్లో ఉప ముఖ్యమంత్రుల అధికారిక ప్రాధాన్యతపై కొత్త చర్చ మొదలైంది. ఇదే నేపథ్యంలో తెలంగాణలోని ప్రభుత్వ కార్యాలయాల్లో భట్టి విక్రమార్క ఫోటో కూడా ఏర్పాటు చేయాలనే ఆలోచనకు వేగం వచ్చినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. క్యాబినెట్ సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించే అవకాశముందని సమాచారం. ప్రభుత్వ పరిపాలనలో ఉప ముఖ్యమంత్రి బాధ్యతలను దృష్టిలో ఉంచుకుని ఫోటో ఏర్పాటు చేయాలనే అభిప్రాయం కొందరు నేతలు వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయంపై తుది స్పష్టత క్యాబినెట్ చర్చల అనంతరం వెలువడే అవకాశముంది. రాష్ట్ర



రాజకీయాల్లో ఈ అంశం మరోసారి చర్చకు దారి తీస్తోంది.

# తెలంగాణ ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

**-ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు పరీక్షలు**

**-9,97,075 మంది విద్యార్థులు హాజరు**

**-30 వేల సీసీ కెమెరాల నిఘాలో నిర్వహణ**

**పల్లె వెలుగు ఫిబ్రవరి 23**

తెలంగాణ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 25 నుంచి మార్చి 18 వరకు జరగనున్న పరీక్షల నిర్వహణపై ఇంటర్ బోర్డు కార్యదర్శి, ఐఏఎస్ అధికారి కృష్ణాదిత్య కీలక వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది మొత్తం 9,97,075 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతుండగా, మొదటి సంవత్సరం నుంచి 4,89,126 మంది, ద్వితీయ సంవత్సరం నుంచి 5,07,949 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,495 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 404 ప్రభుత్వ కళాశాలలు, 221 ఎయిడెడ్ కళాశాలలు, 863



ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, 7 ఇతర విద్యాసంస్థలను ఎంపిక చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ప్రైవేట్ కళాశాలలు అధికంగా ఉండగా, మిగతా జిల్లాల్లో ప్రభుత్వ కళాశాలలకు ప్రాధాన్యత ఇచ్చారు. మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా దాదాపు 30 వేల సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి కేంద్రంపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని, విద్యార్థులు పరీక్షా కేంద్రానికి అరగంట ముందే చేరుకోవాలని సూచించారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తామని, అయితే సమయపాలన పాటించాలని విజ్ఞప్తి చేశారు. మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యార్థులను బయటకు పంపబోమని, ప్రశ్నాపత్రాలు కూడా బయటకు వెళ్లకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హాల్ టికెట్ల వివాదాలపై స్పందిస్తూ, ఫీజులు చెల్లించలేదనే కారణంతో ఎవరినీ ఇబ్బంది పెట్టబోమని తెలిపారు. కోర్టును ఆశ్రయించిన విద్యార్థులకు కూడా హాల్ టికెట్లు జారీ చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 28,500 మంది ఇన్విజిలేటర్లు విధుల్లో ఉంటారని, విద్యుత్, రవాణా, పోలీస్ శాఖల సమన్వయంతో అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు కృష్ణాదిత్య వెల్లడించారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి

**కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిరసన**

**విజయనగరం టౌన్ :**

మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలిన, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సమస్యలపై ఈ బడ్జెట్ సమావేశాల్లో చర్చించాలని కోరుతూ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం గ్రీవెన్స్ లో కమిషనర్ బాలస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి ఎ. జగన్మోహన్‌రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని చెప్పి మాట తప్పిందని, ఈ ప్రభుత్వం అయినా న్యాయం చేస్తుందని ఆశిస్తే అందుకు భిన్నంగా వర్క్ ఔట్ సోర్సింగ్ విధానాన్ని అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. వర్క్ ఔట్ సోర్సింగ్ విధానం అమల్లో భాగంగా ఇతర సచివలయాలకు సర్దుబాటు చేసిన కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ధర్నా కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు బి భాస్కర్ రావు, నాయకులు కుమారి, రామా, రాఘవ, తదితరులు పాల్గొన్నారు.డిఆర్‌డిఎ పీడీకి ఆదేశించారు. ప్రజావేదిక వద్ద 3వేల మందికి సీటింగ్ ఏర్పాట్లు, పోలీసుల సహకారంతో ఆర్‌డిఒ చూడాలన్నారు. బంగారు కుటుంబాల తో ముఖ్యమంత్రితో ముఖాముఖి ఏర్పాటు చేయాలని సిపిఒకు సూచించారు. సమావేశంలో జెసి సేదు మాధవన్,ఔట్ సోర్సింగ్ విధానాన్ని అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. వర్క్ ఔట్




సోర్సింగ్ విధానం అమల్లో భాగంగా ఇతర సచివలయాలకు సర్దుబాటు చేసిన కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ధర్నా కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు బి భాస్కర్ రావు, నాయకులు కుమారి, రామా, రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు పెంచాలంటూ అంగన్వాడీల నిరసన దీక్ష

**మదనపల్లె అర్బన్**

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీలు సోమవారం ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. తమకు పారితోషికం వద్దు ప్రభుత్వ వేతనమే ముద్దు అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధ్యక్షులు మధురవాణి, కార్యదర్శి గంగాదేవి మాట్లాడుతూ పేద గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు విశేష సేవలు అందిస్తున్న అంగన్వాడీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ.26 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2019 నుండి వేతనాలు పెరగకపోవడంతో 2023 డిసెంబర్‌లో 42 రోజుల పాటు సమ్మె చేస్తే, 2024 జూలైలో వేతనాలు పెంచుతామని ప్రభుత్వం మినిట్స్ కాపీ ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వం మారడంతో వేతనాలు పెంచుతామని ప్రభుత్వం ఇచ్చిన మినిట్స్ మరగున పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి వేతనాలు పెంచాలని పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదని విమర్శించారు. బడ్జెట్ సమావేశాలలోనైనా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయడం హర్షనీయమని, మరో 1,810 మినీ సెంటర్లలో క్వాలిఫికేషన్ లేదని మెయిన్ సెంటర్లుగా మార్చలేదన్నారు. మెయిన్ సెంటర్ నిర్వహణ అనుభవం వారికి ఉందని, వారికి



క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. జిఒ నెంబర్ 8 ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని, హెల్పర్ల ప్రమోషన్‌లో రాజకీయ జోక్యం లేకుండా చూడాలన్నారు. ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ పునరుద్ధరించాలన్నారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు భర్తీచేయాలని, లబ్ధిదారులకు బియ్యం, ఆయిల్, కందిపప్పు క్వాంటిటి పెంచి, మెనూ ఛార్జీలు పెంచాలన్నారు. ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించక పోతే ఈ నెల 23 నుండి 27వ తేదీ వరకు ప్రాజెక్ట్, జిల్లా స్తాయిలో చేపట్టి మార్చి 2న విజయవాడలో మహాధర్నా చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి హరిశర్మ, ప్రాజెక్టు సభ్యులు విజయ, శ్యామల, జయలక్ష్మి, శివలక్ష్మి, ఐద్వా జిల్లా కన్వీనర్ భాగ్యమ్మ, రెడ్డిప్రసన్న, షాహీన, అంజలి, అంగన్వాడీలు పాల్గొన్నారు. అంగన్వాడీలకు ఐద్వా మద్దతు తెలుపుతూ రిలే దీక్షలో పాల్గొన్నారు.

వాల్మీకిపురం: కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు పెద్దఎత్తున నిరసనలు వ్యక్తం చేశారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద బైఠాయించి, రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు భూకైళేశ్వరి మాట్లాడుతూ మే నెల అంతా వేసవి సెలవుల జిఒ వెంటనే ఇవ్వాలని, లబ్ధిదారులకు బియ్యం, ఆయిల్, కందిపప్పు క్యాంటిటీ పెంచి, మెనూ ఛార్జీలు పెంచాలని, ఉచితంగా జయలక్ష్మి, శివలక్ష్మి, ఐద్వా జిల్లా కన్వీనర్ భాగ్యమ్మ, రెడ్డిప్రసన్న, షాహీన, అంజలి, అంగన్వాడీలు పాల్గొన్నారు. అంగన్వాడీలకు ఐద్వా మద్దతు తెలుపుతూ రిలే దీక్షలో పాల్గొన్నారు.

వాల్మీకిపురం: కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు పెద్దఎత్తున నిరసనలు వ్యక్తం చేశారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద బైఠాయించి, రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు భూకైళేశ్వరి మాట్లాడుతూ మే నెల అంతా వేసవి సెలవుల జిఒ వెంటనే ఇవ్వాలని, లబ్ధిదారులకు బియ్యం, ఆయిల్, కందిపప్పు క్యాంటిటీ పెంచి, మెనూ ఛార్జీలు గ్యాస్ సరఫరా చేయాలని, ఫ్రీ స్కూల్స్‌ను బలోపేతం చేసి, తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

# గడువులోగా వినతులు పరిష్కరించాలి

**ఏకీకృత కుటుంబ సర్వే వేగవంతం**

**బిసి హాస్టల్స్ పనితీరు మెరుగు పడాలి**

**అధికారులు సచివాలయాలను సందర్శించాలి**

**కలెక్టర్ రాం సుందర్ రెడ్డి**

**విజయనగరంకోట :**

పిజిఆర్ఎస్ వినతులు గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఎం.రాం సుందర్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. అడిట్ రిపోర్టులు పెండింగ్ లేకుండా చర్యలు చేపట్టాలని, ఏకకృత కుటుంబ సర్వే వేగవంతం చేయాలని, అన్నాకాంటీన్లలో ఆహార నాణ్యత పెరగాలని అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పలు అంశాలపై జిల్లా అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిజిఆర్ఎస్ వినతులను రెండు పూటలా లాగిన్‌లో తనిఖీ చేయాలని, రెవిన్యూ పిటిషన్లు కు సంబంధించి తహశీల్దార్లు వ్యక్తిగతంగా హాజరు కావాలని అన్నారు. వినతులకు సంబంధం లేని, అనవసరమైన సమాధానాలు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఐవిఆర్ఎస్ లో తమ శాఖలకు సంబంధించిన ప్రజాభిప్రాయం పై పోజిటివ్ రెస్పాన్సు రావాలని, ఆయా శాఖల వారు తమ పనితీరును సరిదిద్దుకోవాలని తెలిపారు. అధికారులు తప్పనిసరిగా నెలకు 4 సచివాలయాలను సందర్శించాలని, ఏకీకృత కుటుంబ సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. అన్నా కాంటీన్లు, బిసి



వెల్ఫేర్ హాస్టళ్లు, ఇరిగేషన్, హెల్త్, ట్రైబల్ వెల్ఫేర్, పౌర సరఫరాల తదితర శాఖలు తమ పని తీరు మెరుగుపరచుకోవాలని తెలిపారు. సమావేశంలో డిఆర్ఒ మురళి, సిపిఒ బాలాజీ, జిల్లా అదికారులంతా పాల్గొన్నారు.పిజిఆర్ఎస్‌కు 232 వినతులు పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్‌లలో ప్రజలు అందించిన అర్జీలపై నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఇ.మురళి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్‌కు 232 వినతులు అందాయి. డిఆర్ఒ జె.మురళి, ఆర్‌డిఒ కీర్తి, ఇతర అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ అర్జీ దారులతో నేరుగా మాట్లాడి సమస్యల పంచుకోవడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. మత్స్యకార కుటుంబాలకు రూ.5లక్షలు ఇవ్వాలి విజయనగరం టౌన్ : బంగ్లాదేశ్ చెరలో మూడునెలల పాటు బందీలుగా ఉండి ఇటీవల స్వగ్రామాలకు చేరుకున్న భోగాపురం, పూసపాటిరేగ మండలాలకు చెందిన 9 మంది మత్స్యకారులకు ఐదు లక్షల చొప్పున ఆర్థిక సహకారం చేయాలని కోరుతూ కొండ్రాజుపాలెం సర్పంచ్ ఎస్. చిన్నారావు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం గ్రీవెన్స్‌లో డిఆర్ఒ మురళీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి ఎ.జగన్మోహన్‌రావు, ఎస్. కొండ్రాజుపాలెం సర్పంచ్ చిన్నారావు మాటాడుతూ అక్టోబర్ 12న వేట నిమిత్తం వెళ్లిన మత్స్యకారుల సాంకేతిక లోపం కారణంగా బంగ్లాదేశ్ బోర్డర్ క్రాస్ అయ్యారని, అక్కడి కోస్ట్ గార్డ్స్ 9 మంది మత్స్యకారులను అరెస్టు చేసి జైల్లో నిర్బంధించారని తెలిపారు. గత 4 నెలలూ ఉపాధి లేదని, ప్రస్తుతం మరో మూడు నెలలు వేట నిషేధ కాలం కావడంతో ఆ తొమ్మిది కుటుంబాలు పూర్తిగా రోడ్డు ను పడ్డాయని, వారికి కేవలం తక్షణ సహాయం కింద ప్రభుత్వం ఇచ్చిన 10వేలు సరిపోదని అన్నారు. గత ప్రభుత్వం పాకిస్థాన్‌లో చిక్కుకున్న 23 మందికి ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించిందని, ఈ ప్రభుత్వం కూడా ఆ విధంగా ఇవ్వాలని డిఆర్ఒకి విజ్ఞప్తి చేసారు. డిఆర్ఒ స్పందిస్తూ గత ప్రభుత్వం ఇచ్చిన జీవోని పరిశీలించి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారని తెలిపారు. కార్యక్రమంలో బాధిత మత్స్యకారులు మరుపల్లి చిన్నప్పన్న, మరుపల్లి రమేష్, చూరాడ అప్పికొండ, మరుపల్లి ప్రవీణ్, సురాపతి రాము, మరుపల్లి చిన్నప్పన్న, నక్క రమణ, వాసుపల్లి సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణానికి కేటాయింపుల్లో 68% కోత

**2025-26 బడ్జెట్ రూ.6,317 కోట్లను రూ.2,017 కోట్లకు తగ్గింపు**

**అమరావతి బ్యూరో :**

పేదల ఇళ్ల నిర్మాణానికి నిధుల కేటాయింపులో ప్రభుత్వం వెనుకడుగు వేసింది. పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని చెబుతూనే, మరోపక్క ఇందుకు అవసరమైన నిధుల కేటాయింపుల్లో మాత్రం తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని బడ్జెట్ ప్రతిపాదనలు పరిశీలిస్తే స్పష్టమవుతుంది. తాజాగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం గృహ నిర్మాణానికి కేటాయించిన నిధులు పెంపు లేకపోవడం, గత బడ్జెట్‌లో కేటాయింపులను సవరించి 68.07 శాతం వరకూ తగ్గించడం వంటి అంశాలను పరిశీలిస్తే ప్రభుత్వం తీరుకు అద్దం పడుతుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2025-26 బలహీన వర్గాల గృహ నిర్మాణ పథకాలకు రూ.6,317.77 కోట్లను కూటమి ప్రభుత్వం కేటాయించినప్పటికీ రూ.2017.41 కోట్లకు సవరించింది. వచ్చే ఏడాది (2026-27) బడ్జెట్‌లో ఇందుకు రూ.6,357.30 కోట్లు కేటాయించడం గమనార్హం. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం వాస్తవంగా ఖర్చు చేసిన మొత్తం రూ.1,550.74 కోట్లు మాత్రమే ఉంది. ఈ ఏడాది మార్చి నాటికి 5 లక్షల ఇళ్లలో గృహ ప్రవేశాలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ఇటీవల ప్రకటించారు. వచ్చే మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అందరికీ ఇళ్లు అందజేస్తామన్న



ముఖ్యమంత్రి ప్రకటనలకు తగ్గట్టుగా బడ్జెట్‌లో కేటాయింపులు కనిపించడం లేదు. గృహ నిర్మాణంలో వివిధ పథకాలకు గతంలో ఖర్చు చేసిన మొత్తం కంటే ప్రస్తుతం బడ్జెట్ (2025-26) సవరించిన అంచనాల్లో తగ్గించారు. పిఎంజిఎవై (అర్బన్ 2.0)కు గత బడ్జెట్‌లో కేటాయింపులు చేయకపోగా, సవరించిన అంచనాల్లో కేవలం రూ.23.52 కోట్లుగా పేర్కొన్నారు. వచ్చే ఏడాది బడ్జెట్ (2026-27)లో ఈ పథకానికి రూ.575.47 కోట్లుగా కేటాయించారు. పిఎంఎవై (అర్బన్ బిఎల్‌సి)కి గతేడాది బడ్జెట్‌లో రూ.4,637.23 కోట్లుగా ఘనంగా చూపించినా, దానిని ప్రస్తుతం సవరించి రూ.517 కోట్లకు తగ్గించారు. పిఎంఎవై (గ్రామీణ్) పథకానికి 2024-25లో వాస్తవంగా పెట్టిన ఖర్చు రూ.361 కోట్లుగా ఉండగా, 2025-26 బడ్జెట్‌లో రూ.602.30 కోట్లు కేటాయించి, ప్రస్తుతం సవరించి రూ.210.55 కోట్లకు తగ్గించారు. పిఎం జన్‌మాన్‌కు 2024-25లో వాస్తవంగా చేసిన ఖర్చు రూ.28.32 కోట్లు మాత్రమే. 2025-26లో ఇందుకోసం రూ.225 కోట్లు కేటాయించగా, ప్రస్తుతం సవరించి రూ.335.97 కోట్లకు పెంచారు. ఈ బడ్జెట్‌లో రూ.685.70 కోట్లు కేటాయించారు. వీకర్ సెక్షన్ హౌసింగ్ పథకానికి 2024-25 ఏడాది వాస్తవ ఖర్చు రూ.260.56 కోట్లుగా ఉండగా, ఈ పథకానికి రూ.575.47 కోట్లుగా కేటాయించారు. పిఎంఎవై (అర్బన్ బిఎల్‌సి)కి గతేడాది బడ్జెట్‌లో రూ.4,637.23 కోట్లుగా ఘనంగా చూపించినా, దానిని ప్రస్తుతం సవరించి రూ.517 కోట్లకు తగ్గించారు. 2025-26 బడ్జెట్‌లో రూ.326.63 కోట్లు కేటాయించారు. సవరించిన అంచనాల్లో ఇంతే మొత్తం దక్కింది. ప్రస్తుత బడ్జెట్‌లో ఈ పథకానికి కోత వేసి రూ.287.76 కోట్లు మాత్రమే కేటాయించారు. పిఎంఎవై అర్బన్ ఇళ్ల జియో ట్యాగింగ్‌కు రూ.4.94 కోట్లు కేటాయించగా, గృహ నిర్మాణ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు 2025-26లో కేటాయింపులు లేకపోగా, సవరించిన అంచనాల్లో రూ.87 కోట్లు చూపించారు. ప్రస్తుత బడ్జెట్‌లో ఇందుకు రూ.300 కోట్లు కేటాయించారు. గృహ నిర్మాణ సంస్థ రుణాలు 2025-26లో రూ.509.42 కోట్లుగా ఉండగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.491.22 కోట్లుగా ప్రతిపాదించారు.అంచనాల్లో కేవలం రూ.23.52 కోట్లుగా పేర్కొన్నారు.

# సీఎం సందర్శించినా ఫలితం శూన్యం

**బిఆర్ఎస్ మాజీ జడ్పీ చైర్మన్ , నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి.**



**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 23**

ములుగు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాజీ జడ్పీ చైర్మన్, ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి మాట్లాడుతూ. సమ్మక్క బ్యారేజ్ దేవాదుల ఇంటెక్ వెల్ పనులను 90% బిఆర్ఎస్ గవర్నమెంట్ హయాం లోనే పూర్తి చేసామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడుసార్లు దేవాదులను సందర్శించిన ఫలితం శూన్యమనీ కేసీఆర్ ను తన నివాసంలో హారిని యోగా చేయమనడం విడ్డూరమనీ తెలంగాణ ఉద్యమ సమయంలో లేని రేవంత్ రెడ్డి కెసిఆర్ కొట్లాడి సాధించి తెచ్చి పెట్టిన బిక్ష వల్ల తెలంగాణ రాష్ట్రానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని గుర్తు చేశారు .సమ్మక్క సారక్క మహా జాతర మేడారానికి 1000 కోట్లు కేటాయిస్తామని చెప్పి 250 కోట్లు కేటాయించారని ఆ 250 కోట్ల రూపాయలకు లెక్క లేదన్నారు. తమ జిల్లాకు ముఖ్యమంత్రి వస్తున్నాడు అంటే తమ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని తమకున్న సమస్యలు పరిష్కారం అవుతాయని ఎదురుచూసే జనానికి మొండి చూపిందని, కాంగ్రెస్ సర్కార్ సమ్మక్క సారక్క మేడారం జాతర ఆధ్యాత్మికంగా కాకుండా కాంగ్రెస్ పార్టీ వారికి విహారయాత్ర లాగా సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్ ఆకుతోట చంద్రమౌళి, మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, కోకిల మహేష్, కౌన్సిలర్లు బైకని సునీత ఓదెలు, గోనెల భరత్, కోకిల లక్ష్మి, బైకని అనూష సాగర్, మాజీ ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య,పోరిక విజయరాం నాయక్, గండి కుమార్, మాచర్ల ప్రభాకర్, అనుముల సురేష్ సర్పంచ్ బానోత్ సీతారాం, గరిగ రఘు, కాకి పురుషోత్తం, మంజల బిక్షపతి, రావి రామన్ ఉప సర్పంచ్ అన్న తిరుపతి తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.?

# రైతు సంఘర్షణ సభలో కల్వకుంట్ల కవిత ఘాటు వ్యాఖ్యలు

**-కలెక్టరేట్ ముట్టడి, వినతిపత్రం అందజేత**

**-సీడ్ పత్తి రైతుల బకాయిల విడుదలకు డిమాండ్**

**-రుణమాఫీ, రైతు భరోసాపై ప్రభుత్వంపై విమర్శలు**



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన రైతు సంఘర్షణ సభలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. సభ అనంతరం రైతుల సమస్యలపై వినతిపత్రం ఇవ్వడానికి పెద్ద ఎత్తున రైతులతో కలిసి కలెక్టరేట్‌కు బయలుదేరారు. పోలీసుల అనుమతి లేదని గేటుకు తాళం వేయడంతో కవితతో పాటు రైతులు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ సంతోష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సభలో మాట్లాడుతూ నాగర్ కర్నూల్ ఘటనలో చిన్నారి మృతి బాధాకరమని పేర్కొంటూ మౌనం పాటించాలని కోరారు. తెలంగాణలో కుల వివక్షకు తావు లేకూడదని స్పష్టం చేశారు. జోగులాంబ అమ్మవారిపై తనకు ప్రత్యేకమైన భావోద్వేగం ఉందని, భవిష్యత్ కార్యక్రమాలను గద్వాల్ నుంచే ప్రారంభిస్తామని ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్రను గుర్తుచేసి, రాబోయే సామాజిక ఉద్యమంలో కూడా వారు ముందుండాలని విజ్ఞప్తి చేశారు. సీడ్ పత్తి రైతుల బకాయిలు వారం రోజుల్లో విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, లేదంటే దీక్షకు దిగుతామని హెచ్చరించారు. అర్ధరాత్రి కరెంట్ సరఫరా, యూరియా కొరత, యాప్ ద్వారా బుకింగ్ వంటి అంశాలపై ప్రభుత్వాన్ని విమర్శించారు. రైతుల రుణమాఫీ విషయంలో పూర్తి న్యాయం జరగలేదని, ఇంకా 15 లక్షల మంది రైతులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రతి రైతుకు రుణమాఫీ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. కృష్ణమ్మ, తుంగభద్ర నదులు ప్రవహిస్తున్నా నడిగడ్డకు నీళ్లు అందడం లేదని, తుమ్మిళ్ల, నెట్టింపాడు పనులు నత్తనడకన సాగుతున్నాయని విమర్శించారు.సీడ్ పత్తి రైతుల బకాయిలు వారం రోజుల్లో విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, లేదంటే దీక్షకు దిగుతామని హెచ్చరించారు. అర్ధరాత్రి కరెంట్ సరఫరా, యూరియా కొరత, యాప్ ద్వారా బుకింగ్ వంటి అంశాలపై ప్రభుత్వాన్ని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ ప్రాంతానికి న్యాయం చేయలేకపోయాయని అన్నారు. రైతుల కోసం పోరాడే నాయకత్వం అవసరమని, త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో జాగృతి బలంగా పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. రైతులు, మహిళల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటానని కవిత తెలిపారు.

# రాష్ట్ర పోలీసు క్రీడల్లో ప్రతిభ చూపిన జిల్లా పోలీస్

**అభినందించిన ఎస్పి నరసింహా**



**పల్లె వెలుగు ఫిబ్రవరి 23**

తెలంగాణ రాష్ట్ర పోలీసు 4వ రాష్ట్ర పోలీసు క్రీడా పోటీల్లో సూర్యాపేట జిల్లా పోలీస్ క్రీడాకారులు వివిధ క్రీడల్లో ప్రతిభ చూపారు. హైదరాబాద్ పోలీస్ గ్రౌండ్ నందు నిర్వహించిన ఈ క్రీడల్లో యాదాద్రి జోన్ తరపున జిల్లా పోలీసు క్రీడాకారులు కబడ్డీ, వాలీబాల్, బ్యాట్మెంటెన్, కోకో, అథ్లెటిక్స్ క్రీడల నందు ప్రాతినిధ్యం వహించారు. జిల్లా పోలీసు నుండి ప్రాతినిధ్యం వహించి బహుమతులు పొందిన పోలీస్ క్రీడాకారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ నరసింహని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, వీరిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని, మరిన్ని పతకాలు గెలిచి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని కోరారు. రాష్ట్ర స్థాయి క్రీడల్లో యాదాద్రి జోన్ కబడ్డీ పోటీల నందు మహిళా విభాగంలో ప్రథమ స్థానం, వాలీబాల్ పోటీల నందు మహిళా విభాగంలో తృతీయ స్థానం సాధించింది, బ్యాట్మెంటన్ నందు మహిళా విభాగంలో తృతీయ స్థానం సాధించి బహుమతులు గెలుచుకోవడం జరిగింది. కబడ్డీ క్రీడ జట్టు నందు సూర్యాపేట జిల్లా నుండి మహిళా కానిస్టేబుళ్లు దీపిక, అనూష, శిరీష, దివ్యభారతి జట్టు నందు ఉన్నారు. అలాగే వాలీబాల్ జట్టు నందు మహిళా కానిస్టేబుల్ లు లావణ్య, ప్రియాంక, దివ్యభారతి, దీపిక, ప్రవల్లిక, అనూష, శిరీష ప్రాతినిధ్యం వహించారు. బ్యాట్మెంటన్ విభాగం నందు మహిళా కానిస్టేబుల్ అనూష తృతీయ స్థానం సాధించి బహుమతి గెలుచుకోవడం జరిగింది. పురుషుల విభాగంలో అథ్లెటిక్స్ నందు నందు ఆర్ఎస్ఐ మహేష్ 1500 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్, ఐదు కిలోమీటర్ల పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించారు. అలాగే కానిస్టేబుల్ స్వామి జావెల్లింగ్ త్రో నందు గోల్డ్ మెడల్ సాధించారు. జాతీయస్థాయి పోలీస్ క్రీడలకు ఎంపిక..,జాతీయస్థాయి పోలీసు క్రీడా పోటీలకు జిల్లా పోలీసు నుండి పోలీసు క్రీడాకారులు ఎంపికైనారు. కబడ్డీ జట్టులో ప్రాతినిధ్యం వహించిన ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కు చెందిన మహిళా కానిస్టేబుల్ దీపిక, జిల్లా ఆర్మ్డ్ పోలీసు విభాగానికి చెందిన మహిళా కానిస్టేబుళ్లు అనూష, శిరీష లు జాతీయస్థాయిలో జరగనున్న కబడ్డీ పోలీసు క్రీడా పోటీలకు ఎంపికైనారు. జాతీయస్థాయిలో జరగనున్న వాలీబాల్ పోటీలకు జిల్లా ఆర్మ్డ్ పోలీసు విభాగానికి చెందిన మహిళా కానిస్టేబుల్ లావణ్య ఎంపికయ్యారు, కోకో క్రీడా పోటీలకు జిల్లా ఆర్మ్డ్ పోలీసు విభాగానికి చెందిన మహిళా కానిస్టేబుళ్లు దివ్యభారతి అనూష ఎంపికైనారు. జిల్లా పోలీస్ క్రీడాకారులకు జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్ పెక్టర్ జానయ్య సారథ్యం వహించారు. ఈ సందర్భంగా బహుమతులు పొందిన పోలీస్ క్రీడాకారులను జిల్లా ఎస్పీ నర్సింహ తన కార్యాలయం నందు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి పోలీస్ క్రీడల్లో ప్రతిభ చూపాలని జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ గారు ఆకాంక్షించారు. ఏ స్థాయిలో ప్రతిభ చూపే పోలీస్ క్రీడాకారులకు సర్వీస్ నందు ఇంక్రిమెంట్లు నమోదు అవుతాయని అలాగే ప్రమోషన్ విషయంలో ముందుండే అవకాశం ఉందని తెలియజేశారు. కార్యక్రమం నందు ఎస్పీ వెంట అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి జనార్ధన్ రెడ్డి ,డిఎస్పి నరసింహా చారి, రిజర్వ్ ఇన్స్ పెక్టర్ జానయ్య, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచంద్ర గౌడ్, క్రీడాకారులు ఉన్నారు.

# నరసాపురం గ్రామంలో దోమల నివారణకు పాగింగ్



**రుద్రవరం.పల్లె వెలుగు :**

మండలంలోని నరసాపురం గ్రామంలో దోమల నివారణ కోసం సోమవారం పాగింగ్ నిర్వహించినట్లు కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో దోమలు విపరీతంగా వృద్ధి చెంది మనుషులపై దాడి చేస్తున్నడంతో వాటిని నివారించడానికి పాగింగ్ పొగ ద్వారా దోమలను నివారించడానికి స్ప్రే చేయడం జరిగిందన్నారు.

# ఈనెల 28న మండల సర్వసభ్య సమావేశం

**రుద్రవరం.పల్లె వెలుగు :**



ఈనెల 28వ తేదీన రుద్రవరం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ 28వ తేదీ ఉదయం 10:30 మండల అధ్యక్షులు మబ్బు బాలస్వామి అధ్యక్షతన సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ఈ సమావేశానికి జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, సకాలంలో హాజరు కావాలన్నారు. అలాగే ఆయా శాఖలకు చెందిన అధికారులు వారి ప్రగతి నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని ఎంపీడీవో తెలిపారు.

# రుద్రవరం ఆదర్శ పాఠశాలకు జిల్లా స్థాయి లాంగ్వేజ్ (తెలుగుఇంగ్లీష్) ఫెస్టివల్‌లో ప్రథమ స్థానం

**రుద్రవరం. పల్లె వెలుగు :**

జిల్లా స్థాయి భాషా పోటీలు నంద్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో ఆదర్శ పాఠశాల కు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ విజయాలు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. జిల్లా స్థాయి లాంగ్వేజ్ (తెలుగు, ఇంగ్లీష్) ఫెస్టివల్‌లో రుద్రవరం ఆదర్శ పాఠశాల ప్రథమ స్థానాన్ని సాధించడం విశేషంగా చెప్పుకోవచ్చు అని ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. తెలుగు భాషలో నిర్వహించిన వివిధ పోటీలలో 7వ తరగతి విద్యార్థి యథీంద్ర సింహ అద్భుతమైన ప్రదర్శనతో ప్రథమ బహుమతిని సాధించారు. అలాగే ఇంగ్లీష్ భాషలో నిర్వహించిన పోటీలలో శశిధర్ ప్రథమ స్థానం సాధించగా, హారిక ద్వితీయ బహుమతిని గెలుచుకుని తమ ప్రతిభను నిరూపించారు. ఈ విజయాలు విద్యార్థుల కష్టపడి



చేసిన సాధనతో పాటు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం మరియు నిరంతర ప్రోత్సాహం ఫలితంగా సాధ్యమయ్యాయని ఆయన అన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దిన వైస్ ప్రిన్సిపాల్ రజినీ,ఉపాధ్యాయులకు, ముఖ్యంగా భాషా ఉపాధ్యాయులు, ఈరన్న,బషీర్, గౌసియా, దివాకర్, నాగరాజు, రాజ్ కుమార్, హాబీబా అందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే





విద్యార్థులకు నిరంతర ప్రోత్సాహం అందిస్తూ అంకితభావంతో సహకరించిన, తల్లి తండ్రులకి, ఇంగ్లిష్ రాజ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులను నంద్యాల జిల్లా విద్యాధికారి పి. జనార్దన్ రెడ్డి జిల్లా అధికారులూ అందజేశారు. ఈ విజయాలు భవిష్యత్తులో ఇంకా గొప్ప విజయాలకు ప్రేరణగా నిలుస్తాయని పాఠశాల యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.

# 2 బిల్లులకు శాసనసభ ఆమోదం

**అమరావతి బ్యూరో:పల్లె వెలుగు**





ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది. శాసనసభ సోమవారం టి విరామం అనంతరం సమావేశమవ్వగా స్పీకరు స్థానంలో ఉన్న డిప్యూటీ స్పీకరు కె రఘురామ కృష్ణరాజు బిల్లులను ప్రవేశపెట్టేందుకు మంత్రులకు అవకాశం ఇచ్చారు. దీంతో హోంమంత్రి వంగలపూడి అనిత ఆంధ్రప్రదేశ్ జైళ్ల, సంస్కరణ సర్వీసుల బిల్లును సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆమె బిల్లుకు ఆవశ్యతను వివరిస్తూ.. ఖైదీలను శిక్షించడమే లక్ష్యంగా బ్రిటీష్ కాలం నాటి చట్టాలు ఉన్నాయని, ఖైదీలను సంస్కరించడం, జైళ్ల నిర్వాహణలో ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సదుపాయాల కల్పనకు చట్ట సవరణ చేస్తున్నట్లు చెప్పారు.

# ఈనెల 26న ఉపాధి హామీ పనులపై 19 వ సామాజిక తనిఖీ

**రుద్రవరం. పల్లె వెలుగు :**



ఈనెల 26వ తేదీన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై 19వ సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ 1,4,2024 నుంచి31,3,2025 వరకు గ్రామాలలో జరిగిన ఉపాధి హామీ పనులపై జరిగిన సామాజిక తనిఖీలు వచ్చిన అంశాలపై ప్రజా వేదిక నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

# గోదావరి పుష్కరాలకు ఏర్పాట్ల పై ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్**

**ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23,**

గోదావరి పుష్కరాలకు అవసరమైన ఏర్పాట్లకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గోదావరి నది తీరం గల జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో గోదావరి పుష్కర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ రాష్ట్రంలో గోదావరి నది తీరంలో జరగనున్న పుష్కరాల సంబంధిత ఏర్పాట్లపై పూర్తి స్థాయిలో నివేదికలు తయారు చేసి సమర్పించాలని తెలిపారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారిశుద్ధ్యం, త్రాగునీరు, వైద్య శిబిరాల ఏర్పాటు, గజ ఈతగాళ్ల ఏర్పాటు, బందోబస్తు ఇతర





పూర్తి స్థాయి సదుపాయాలు కల్పించే దిశగా ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో గోదావరి పుష్కరాలు నిర్వహించడానికి చేయవలసిన ఏర్పాట్లను, సంబంధించిన అంశాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గోదావరి పుష్కరాలు ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా నిర్వహించడం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో మొత్తం నాలుగు పుష్కర





ఘాట్లలను మంగపేట, ముళ్ళ కట్ట, రామన్నగూడెం, అంకన్నగూడెం పుష్కర ఘాట్ లను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని,ప్రతి పుష్కర ఘాట్ వద్ద భక్తులకు త్రాగునీరు మరుగుదొడ్లు పార్కింగ్ విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నిరంతర విద్యుత్ సరఫరా

**సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆనందం**

**ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23,**

ఎన్పీడీసియల్ పరిధిలో విద్యుత్ డిమాండ్ గత ఏడాది మార్చి నెలలో 5,816 మెగావాట్లు ఉండగా, ఈ సంవత్సరం ఫిబ్రవరి 21 నాటికి 5,904 మెగావాట్లకు చేరిందని ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ అ.ఆనందం తెలిపారు. రాబోయే వేసవిలో పీక్ డిమాండ్ ఎంత పెరిగినా దానికి అనుగుణంగా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించేందుకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని వెల్లడించారు. వేసవి అవసరాలను దృష్టిలో ఉంచుకుని పట్టణ ప్రాంతాల్లో లోడ్ పెరుగుదల అంచనాల మేరకు ఓవర్‌లోడ్ అవుతున్న పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని 33 పెంచినట్లు తెలిపారు. అదనంగా పలు 49 కొత్త పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన చోట్ల రెండు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే ఏడు కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు, విద్యుత్ సరఫరా నాణ్యత మెరుగుపరిచేందుకు 27.35 క కె ఎం 33/11 కేవీ ఇంటర్‌లింకింగ్ లైన్లను కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. వేసవికాలంలో వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన , నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అన్ని స్థాయిల్లో ముందస్తు చర్యలు పూర్తిచేసినట్లు తెలిపారు.



ఎటువంటి అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో కంకణబద్ధంగా పనిచేస్తున్నారని సూపరింటెండింగ్ ఇంజనీర్ స్పష్టం చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com